నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | సెప్టెంబర్ 22. 2024 | www.navatelangana.com

హరితహారానికి తూట్లు

- నాటిన మొక్కలు నరికిన సోలార్ ప్లాంట్ యాజమాన్యం

నవతెలంగాణ- నవాబ్‌పేట



నవాబ్ పేట మండల పరిధిలోని ఇప్పటూర్ గ్రామ సమీపంలో ఉన్న సోలార్ ప్లాంట్ యాజమాన్యం సోలార్ ప్లాంట్ కు ప్రహరీ గోడకు ఆనుకుని నాటిన మొక్కలు దాదాపు వందకు పైగా ఉన్నాయి.తమ ప్లాంట్ కు ఆనుకుని ఉన్నాయని సాకుతో మొత్తం నరికి వేశారు.ఈ విషయం పై స్థానిక ప్రజలు చూసి యాజమాన్యం తీరుపై విమర్శలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా లక్షల రూపా యలు వెచ్చించి పెంచి మొక్కలు నాటితే సోలార్ ప్లాంట్ యాజమాన్యం ఈ విధంగా మొక్కలు ధ్వంసం చేస్తే ఎలా అని అంటున్నారు.సోలార్ ప్లాంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సంబందించిన అధికారులు వారికి భారీ ఎత్తున జరిమానా విధించాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయం పై ఇప్పటూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా సోలార్ ప్లాంట్ యాజమాన్యం నాటిన మొక్కలు నరికిన విషయంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.వారిపై చర్యలు తీసుకుంటామని జరిమానా విధించింది నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

రహదారి బాగు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ- మిడ్జిల్



మండలంలోని వాడ్యాల గ్రామం నుంచి వ్యవసాయ పొలాలకు వెళ్లే రహదారి లేక రైతులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వాడ్యాల గ్రామానికి చెందిన రైతు సంఘం నాయ కులు మధు, చిక్కొండ రాఘవేందర్, సత్తార్, నాగరాజు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి వినపత్రాన్ని అందజేశారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాలకు బూట్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా వాడియాల గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి రైతులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. వాడియాల గ్రామ శివారు నుండి కొత్త చెరువు నుండి రహదారి లేక రైతులు ఎంతో ఇబ్బందులు గురవుతున్నారని రహదారికి నిధులు కేటాయించి త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు. వాడియాల నుండి వెల్జాల్ రోడ్డు వరకు రోడ్డు పనులు చేయాలని కోరారు. పాల బిల్లులు రాక రైతులు ఎంతో ఇబ్బందులు పెడుతున్నారని వెంటనే పాల బిల్లులు విడుదలయ విధంగా కృషి చేయాలని పాల రైతులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి తిరుపతిలోని అందజేశారు ప్రభుత్వ తో మాట్లాడి త్వరగా రైతులకు పాల బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తానని ఆమె ఇచ్చారు. .

సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం పట్ల హర్షం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలుగు విశ్వవిద్యాలయానికి ప్రసిద్ధ పరిశోధకులు, గోల్కొండ పత్రిక సంపాదకులు, తొలి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సురవరం ప్రతాపరెడ్డి పేరును రాష్ట్ర ప్రభుత్వం పెట్టడం పట్ల శనివారం పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి తొలి శాసనసభ్యుడిగా, కవిగా, రచయితగా, తెలంగాణ భాషా సంరక్షకుడిగా తెలుగు సాహిత్యానికి సురవరం ప్రతాపరెడ్డి ఎనలేని సేవలు చేశాడన్నారు. ఆయన పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టడం సముచిత నిర్ణయమన్నారు.

చదువు ద్వారానే సమాజంలో మార్పు

నవతెలంగాణ-మిడ్జిల్



చదువు ద్వారానే సమాజంలో మార్పు సాధిస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన బరిగల విజయ్ కుమారి రాజా రత్నం దంపతుల కుమారుడు బిల్గేట్స్ రెడ్డి లండన్ లో ఎల్ఎల్ఎం చదువు కోవ డానికి వెళ్తున్న సందర్భంగా శనివారం మండల కేంద్రం లోని చర్చిలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మారుమూల గ్రామంలో పుట్టి పెరిగి ఉన్నత చదువులకు లండన్ కి వెళ్లడం ఎంతో గొప్ప విషయమని ఆయన కొనియాడారు. బి.ఆర్ అంబేద్కర్ కూడా ఎల్ఎల్ఎం కోసం లండన్ వెళ్లి చదువుకున్నారని అంబేద్కర్ కలలు నిజం చేయాలని ఆయన తెలిపారు. దళిత కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులకు బయట దేశానికి వెళ్లడం కుటుంబానికి కాకుండా మండలానికి ఎంతో పేరు ప్రతిష్టలు వస్తాయని ఆయన తెలిపారు.అంతకుముందు కుటుంబ సభ్యులు బంధువులు ఆయనకు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎంఈఓ మంజుల దేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, కుటుంబ సభ్యులు రుతమ్మ దేవయ్య, పాస్టర్లు, రాజా నందం, విజయ్ కుమార్, నాయకులు బాలయ్య దానియేలు వెంకటయ్య శ్రీనివాస్ నాయక్ గౌస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


న్యూ లైఫ్ ఆసుపత్రి నిర్వహకులకు షో కాజ్ నోటీసు

- ఆస్పత్రి రిజిస్ట్రేషన్ ఎందుకు రద్దు చేయకూడదో సమాధానం ఇవ్వాలి

నవ తెలంగాణ- మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని న్యూ లైఫ్ ఆసుపత్రి నిర్వాహకులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శుక్రవారం షో కాజ్ నోటీసును జారీ చేశారు. న్యూ లైఫ్ ఆసుపత్రి పై వచ్చిన ఫిర్యాదులు స్థానిక పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు, మీడియా లో వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ నోటీసులను జారీ చేశారు. ఈనెల 19వ తేదీన తాడూరు మండలం ఎత్మతా పూర్ గ్రామానికి చెందిన ఎస్ స్వప్న అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు 18-03-2024 న బి.పృథ్వీరాజ్ బి.ఎస్.పి నాగర్ కర్నూల్ అధ్యక్షుడు ద్వారా అందిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ షో కాజ్ నోటీసు జారీ చేసినట్లు అందులో పేర్కొన్నారు. న్యూ లైఫ్ ఆసుపత్రిలో ఎండి,సమీర్ అర్హత లేకున్నా రోగులకు వైద్యం చేస్తున్నాడని, అదేవిధంగా ఆసుపత్రికి వచ్చిన మహిళా పేషెంట్ల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని, బిజినపల్లి మండలం గుడ్ల నర్వ గ్రామానికి చెందిన వట్టేపు అరవింద్ అనే యువకుడి విషయం పై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా న్యూ లైఫ్ ఆసుపత్రి లైసెన్స్ ను ఎందుకు రద్దు చేయకూడదో మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. పై ఆరోపణలకు సమాధానం ఇవ్వని ఎడల ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ను రద్దు చేయడం జరుగుతుందని అందులో పేర్కొన్నారు. ఇట్టి నోటీసును ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కు మరియు న్యూ లైఫ్ ఆసుపత్రి కన్సల్టెంట్ డాక్టర్ కే, సుధాకర్ కు జారీ చేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం



నవతెలంగాణ- జడ్చర్ల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం స్వచ్ఛతా హి సేవా"పరిశుభ్ర భారత్" కార్యక్రమం భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛతా హి సేవాలి "పరిశుభ్ర భారత్" కార్యక్రమం 5 వ రోజు లో భాగంగా స్థానిక డా. బి. ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల, జడ్చర్ల లో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో వాలంటీర్లు పరిసరాలను శుభ్రం చేశారు.

ఆత్మరక్షణ కోసమే కరాటే

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

ఆత్మరక్షణ కోసం బాలికలు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ప్రిన్సిపల్ రహీం అహ్మద్ ఫారూఖీ అన్నారు. శనివారం కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో కరాటే శిక్షణను హెచ్ఎం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మూడు నెలలపాటు బాలికలకు కరాటే శిక్షణను ఏర్పాటు చేసినట్లు, బాలికలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ వల్ల ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, అతహర్ అహ్మద్. ఖతలయ్య, సాజిద్ ఖాన్, నదీం, చారి, రహీం, నవీన్ కుమార్, గోపాల్, ఎస్ఎస్. ఖాద్రీ, సంతోష్ పాల్గొన్నారు.

జిల్లాలో గ్రంథాలయ సేవలు విస్తరించాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



గ్రంథాలయ సేవల విస్తరణలో భాగంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో పౌర పఠన మందిరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ శివేంద్ర ప్రతాప్ అన్నారు.శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ లో ఉన్న జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సుందరీకరణ, పిల్లలు, మహిళా గ్రంథాలయం లో సీసీ కెమెరాల ఏర్పాటు , సుంద రీకరణ తదితర అంశాల అంశాలపై చర్చ జరిగింది. పిల్లలు, మహిళా గ్రంథాలయంతోపాటు జిల్లా కేంద్ర గ్రంథాల యంలో కొత్తగా ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు.జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ మనోజ్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, జిల్లా సమాచార శాఖ ఇంచార్జ్ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ శ్రీ హరిశంకర్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

నిలిచిన పాల బిల్లులు

పాడి రైతులకు ప్రోత్సాహం కరువు

- పాడి రైతులను మరిచిన పాలకులు
- నాలుగు నెలలుగా నిలిచిన పాల బిల్లులు
- నాలుగేళ్లుగా నిలిచిన ప్రోత్సాహం
- రెగ్యులర్ బిల్లులు సైతం అందరి పరిస్థితి
- నాగర్‌కర్నూల్ జిల్లాలో బకాయి పడిన నాలుగు కోట్లు
- ఉమ్మడి జిల్లాలో వ్యాప్తంగా రూ. 50 కోట్లకు పైగానే..



వెల్దండలో పాలను రోడ్డుపైపోసి నిరసన చేస్తున్న పాడి రైతులు

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాలపై సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తోంది.నూటికి 80 శాతానికి పైగా ఆధారపడిన వ్యవసాయం దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వస్తున్నాయి. అష్టకష్టాలు పడిపశువులను పెంచి వాటి ద్వారా వచ్చే పాలు అమ్ముకుంటే కనీసం బిల్లులైన రాకుంటే ఎలా బతకాలని పాడి కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ మను గుర్తించి నెల నెల బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు కోరారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వ్యవసాయంతో పాటు అనుబంధరంగమైన పాడిని నమ్ముకున్న రైతులు పాలకుల నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ సంస్థలైన విజయ డైయిరీకి పాలు పోసే రైతులకు సకాలంలో బిల్లు రాక పోవడంతో పాడి కుటుంబాలు ఆందో ళన చెందుతున్నారు. అతివృష్టి అనా వృష్టితో వ్యవసాయంలో పెట్టుబడి కూడా వెళ్లడం లేదు. దీంతో ప్రత్యామ్నా యంగా పాడి పరిశ్రమను ఎంచుకున్నారు. పాడి పశువులను నమ్ముకున్న రైతులకు పాల బిల్లులు సకాలంలో చెల్లించక పోవడంతో అప్పులు చేయ వలసిన పరిస్థితి వస్తుందని రైతులు అన్నారు. వ్యవ సాయం అనుబంధ రం గాలను ప్రోత్సహిస్తామని పాల కులు చెబుతున్న అమలు చేయడం లేదని ఆరో పణలు వస్తు న్నాయి. పాల ఉత్పత్తిలో రాష్ట్రంలోని రెండో స్థానంలో నాగర్ కర్నూల్ జిల్లా రైతులకు గత ప్రభుత్వం ప్రకటిం చిన లీటర్‌కు నాలుగు రూపాయల ప్రోత్సాహం రెగ్యులర్ బిల్లులు సుమారు 50 కోట్ల వరకు బకాయి లున్నాయి. నాలుగేళ్లుగా జాడలేని ప్రోత్సాహం లేక చాలా మంది రైతులు పాడి పరిశ్రమకు దూరమ వుతు న్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2016లో పాడి రైతులను ప్రోత్సహించేందుకు లీటరుకు ప్రోత్సాహ కంగా లీటరుకు నాలుగు రూపాయలు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించింది.మొదట్లో రెండు నెలల పాటు సాఫీగానే ప్రోత్సాహం రైతులకు ఇచ్చారు. ఆ తర్వాత రెండు మూడు ఏళ్లకు ఒక్కసారి రావడం పరిపాటిగా మారింది. 2020 ఏప్రిల్ నుంచి రైతులకు ప్రోత్సాహం పూర్తిగా నిలిపేశారు. నాలుగేళ్లుగా ప్రోత్సాహకం రాకపోవడంతో సుమారు 30 కోట్ల మేర బిల్లులు పెండింగ్ ఉన్నాయని రైతులు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా తమ కష్టాలు తీరుతాయ నుకుంటే రెగ్యులర్ బిల్లుల కూడా పెండింగులో పెట్టారని రైతులు పెర్కొన్నారు. అదేవిధంగా మే మొదటి తేదీ నుంచి మూడు బిల్లులు పెండింగ్ ఉండడంతో సుమారు రూ .50 కోట్ల మీద రైతులకు రావాల్సిం దని అంచాన. దీంతో తమకు పాడి పశువుల పోషణ భారంగా మారుతుందని రైతులు చేప్పారు.

జిల్లా వ్యాప్తంగా

పాల సేకరణ ఇలా..

నాగర్ ర్నూల్ జిల్లాలో10 వేల మంది రైతులు 80 వేల లీటర్ల ను ప్రతిరోజు విజయ డైయిరీకి పోస్తుంటారు. మహబూబ్ నగర్‌లో 12 వందల మంది రైతులు. ప్రతిరోజు 36 వేల లీటర్లు పాలు విజయ డైయిరీలో పాలు పోస్తున్నారు. గద్వాలలో 250 మంది రైతులు 1000 లీటర్లు పోస్తారు.వనపర్తి జిల్లాలో 400 మంది రైతులు 3000 లీటర్లు నారాయణపేట జిల్లాలో 250 మంది రైతులు 1500 లీటర్లను విజయ డైయిరీకి పోస్తుం టారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 50 కోట్లకు పైగా బకాయి లున్నాయి. గ్రామాలల్లో జిల్లా కేంద్రా లలో పాలసేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో కల్వకుర్తి పాలశీతల కేంద్రంలో 38 వేల లీటర్లు, అచ్చంపేటలో 11 వేల లీటర్ల పాలు ప్రతినిత్యం వస్తుంటాయి.వీటితోపాటు బీఎంసి కేంద్రాలైన వెల్దండలో 12వేల, నాగర్ కర్నూల్ లో 2,600, కొండారెడ్డిపల్లికి 17వేలు, మాదారంలో 2,400, గుండూరులో 1600, ఊరు కొండలో 6600, కుప్ప గుడ్లలో 7500 లీటర్ల పాలను ప్రతినిత్యం సేకరిస్తు ంటారు. ఈ క్రమంలో పెండింగ్ ఉన్న బిల్లులు తక్షణమే చెల్లించి ఆదుకోవాలని పాడి రైతులు కోరుతున్నారు.



పశు పోషణ భారమవుతుంది

మా కుటుంబం నడవాలంటే పశువులు ఆరోగ్యంగా ఉండాలి.అవి ఆరోగ్యంగా ఉండాలంటే వాటికి మేత సరైన సమయానికి వైద్యం అందివ్వాలి. నాలుగు నెలలుగా బిల్లు రాకుంటే బతికేది ఎలా. ప్రోత్సాహం నిలిపేసి నాలుగేళ్ల అయింది. ఇప్పుడు మేము పోసిన వాళ్లకు నైనా బిల్లులు ఇవ్వ కపోతే ఎలా కుటుంబాలు పోషించుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు ప్రోత్సాహ కాలను విడుదల చేయాలి. లేనిచో ఆందోళన చేస్తా.

భగవంత రావు నాగర్ కర్నూల్

రియల్ ఎస్టేట్ సమస్యలు పరిష్కరించండి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడి ఉపాధి పొందుతున్న వారి సమస్యలు పరిష్కరించాలని రియల్ ఎస్టేట్ జేఏసీ ప్రతినిధులు కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. శనివారం రియల్ ఎస్టేట్స్ అసోసియేషన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని కలిసి రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన సమస్యలు ఆమె దృష్టికి తీసుకుపోయారు. గ్రామపంచాయతీ లేఔట్స్ లో మిగిలి ఉన్న ప్లాట్లను కట్ ఆఫ్ డేట్ తో రిజిస్ట్రేషన్లు అనుమతి ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో డిటిసిపి నిబంధనల ప్రకారము జీపీ లేఅవుట్లు పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని అర్హతలు కలిగి ఉన్న లేఔట్స్ , హౌస్ కన్స్ట్రక్షన్ పర్మి పర్మిషన్లు జాప్యం లేకుండా ఇవ్వాలన్నారు. రియల్ ఎస్టేట్ రంగం క్రయ విక్రయాలు లేక ఇబ్బందుల్లో ఉన్న కారణంగా స్టాంప్ డ్యూటీలను మార్కెట్ వ్యాల్యూ చార్జెస్ పెంచాలనే యోజనను విరమింప చేసుకోవాలని తెలిపారు. స్పందిస్తూ నేను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని తెలపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అహ్మద్ అలీ వైస్ చైర్మన్ హైదర్ అలీ, కన్వీనర్స్ చందు యాదవ్, రవి కిరణ్, కృష్ణయ్య, రమేష్ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ రియాజుద్దీన్, వెంకటేష్ గౌడ్ కిరణ్ కుమార్, రిజ్వాన్, భాను ప్రతాప్ శ్రీనివాసులు, రాకేష్ శ్రీనివాస్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య గొప్పతనాన్ని తెలియజేస్తున్న ఎగ్జిబిషన్

-ఎస్వీఎస్ సై న్స్ ఎగ్జిబిషన్ తిలకిస్తున్న విద్యార్థులు ప్రముఖులు

నతెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలో ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన వైద్య విధాన గొప్పతనం తెలియజేసే సైన్స్ ఎగ్జిబిషన్ను వందలాది మంది విద్యార్థులు ప్రముఖులు సందర్శిస్తున్నారు.శనివారం మహబూబ్ నగర్ జడ్చర్ల ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఈ సైన్స్ ఎగ్జిబిషన్ సందర్శించారు. చనిపోయిన తర్వాత మనుషుల శరీర విరిభాగాలు విద్యార్థులకు వివరిస్తూ అక్కడి శిక్షణ పొందుతున్న డాక్టర్లు అనేక విషయాలను తెలియజేస్తున్నారు. మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ అక్కడికి వెళ్లి జరుగుతున్న ఎగ్జిబిషన్ కళ తిరుగుతూ తిలకించారు. 25 రూములలో ఏర్పాటు చేసిన వివిధ బాడీ విభాగాలు అందరికీ అర్థమయ్యే విధంగా అక్కడే డాక్టర్లు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ రామ్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది, డాక్టర్లు పాల్గొన్నారు.



ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి లక్ష్యం : ఎమ్మెల్యే

మిడ్జిల్ : ప్రజలు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కష్టపడి పేద పిల్లల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దోనూర్, వల్లపు రావు పల్లి, అయ్యవారి పల్లి, వాడియాల, వేముల, మిడ్జిల్, బోయిన్పల్లి ,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే సొంత డబ్బులతో షూలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల హెచ్ఎంలు తారా సింగ్ ,సుధాకర్, మద్దమ్మ సరస్వతి, ఎలీషా బేత్ రాణి, అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను చిన్న పిల్లల్లోనే దేవుడ్ని చూస్తానని, వారి కోసం ఏదైనా చేస్తానని ఎంత సమయమైనా కేటాయిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లకు చెందిన విద్యార్థులకు బూట్లను ఇస్తున్నామని, వచ్చే ఏడాది



బూట్లతో పాటుగా స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లను కూడా ఉచితంగా ఇస్తామని ప్రకటించారు. దిగువ మధ్యతరగతికి చెందిన తల్లిదండ్రులు కూడా అప్పులు చేసి, తమ ఆస్తులను అమ్ముకొని తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చదివిస్తున్నారని చెప్పారు.భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాల తరపున పేదలందరికీ షూ అందిస్తానని ఇచ్చిన ఆమె ప్రకారమే ప్రభుత్వ పాఠశాల పేద పిల్లలందరికీ షూ పంపిణీ చేస్తున్నానని తెలిపారు. ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటూ ప్రస్తుతం జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన సుమారు 27 వేల మంది విద్యార్థులకు బ్రాండెడ్ షూలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్ రబ్బాని, శివకుమార్ ,ఎమ్మార్వో రాజు నాయక్, ఎంపీడీవో గీతాంజలి, మండల విద్యాధికారి, మంజులాదేవి, ఏవో సిద్ధార్థ, పంచాయతీరాజ్ ఏఈ అశ్రుత్ రాయ, ఆర్డబ్ల్యుసి రవితేజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, గౌస్, సాయిలు, మల్లికార్జున రెడ్డి,విజయ్ కుమార్, వెంకటేష్ గౌడ్, మున్నూరు జంగయ్య, వేముల జంగయ్య, వెంకట శివప్రసాద్, బాబా, రవికుమార్, రామ్ గౌడు, మల్లయ్య, వెంకటయ్య , ప్రదీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొర్రా రవికుమార్, ఉస్మాన్, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కంచన పల్లి నరసింహ, తదితరనాయకులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఆరోగ్యం

- ఎంపీడీఓ జయరాం, ఎస్సై విక్రమ్

నవతెలంగాణ- నవాబుపేట

క్రీడలలతోనే మానసిక, శారీరక,ఆరోగ్యం ఒత్తిడిని జయించవచ్చని ఎంపీడీఓ జయరాం నాయక్ ఎస్సై విక్రమ్ ఎంఈఓ రాజు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడల పోటీలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయి మాట్లాడారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడా నైపుణ్యం కలిగి ఉండాలి అని సూచించారు.గెలుపు ఓటమి సమానం గా భావించి ఓటమి కూడా రేపటి గెలుపు కోసం కృషి చేస్తానని భావించాలని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల పోటీలలో మొదటి రెండవ బహుమతులకు స్పాన్సర్ గా మండల కేంద్రానికి చెందిన యువ నాయకులు హజహర్ అలీ తన సొంత డబ్బుతో బహుమతులు ప్రదానం చేసి తన ప్రోత్సాహం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలోప్రధాన ఉపాధ్యాయులు దశరథ్ నాయక్ జయరాజ్ఞ జికల్ డైరెక్టర్ నవీన్ కుమార్, పాల్గొన్నారు.

విద్యార్థుల చదువు పట్ల తల్లి తండ్రులు దృష్టి పెట్టాలి.

- మండల విద్యాశాఖాధికారి రాజు నాయక్

నవతెలంగాణ- నవాబుపేట

విద్యార్థుల చదువు పట్ల తల్లి తండ్రులు దృష్టి చాలా కీలకం అని మండల విద్యాశాఖాధికారి రాజు నాయక్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సీజనల్ వ్యాదుల పట్ల తల్లి తండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఇంటి దగ్గర ఉపాధ్యాయులు విద్యార్థులను ఇచ్చిన హోం వర్క్ చేసుకునేందుకు తగిన సమయం ఇవ్వాలన్నారు. టీవీ లు ,సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలని సూచించారు.విద్యార్థులకు అవసరమైన పెన్నులు, పెన్సిల్,నోట్ బుక్ తగిన విద్యా సామాగ్రి కొనివ్వాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య, సీఆర్పీ జనార్ధన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య

నవతెలంగాణ మిడ్జిల్



మండల కేంద్రం చెందిన యువతి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకున్నది. గ్రామస్తుల వివరాలు ప్రకారం మండల కేంద్రం చెందిన అంతారం అఖిల (19) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి చేసుకుని మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మిడ్జిల్ ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడును వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

విద్యార్థి మేధస్సును పెంచేది బీఏ కోర్స్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు వారి మేధో శక్తిని పెంచుకునేందుకు బీఏ చదివిన వారికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని శ్రీ వాసవి డిగ్రీ పీజీ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్ అన్నారు. శనివారం కళాశాలలో యజమాన్య కుమారస్వామి విశ్వనాథం అధ్యక్షత వహించారు. నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాలమూరు విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ విభాగ అధిపతి భూమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఉన్నత చదువులు చదవడానికి వచ్చిన విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు పట్టుదలతో ఇష్టపడి చదవాలని పలువురు అధ్యాపకులు సూచించారు.కార్యక్రమంలోకళాశాల కుమారస్వామి, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ రఫిక్



నవతెలంగాణ-నవాబుపేట

ప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ మండల ఇంచార్జి యండి రఫిక్ అన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వాక్సినేషన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.వ్యక్తిగత పరిశుభ్రత,పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు ఉండకూడదన్నారు. అని,పరిసర ప్రాంతాల్లో చెత్త లేకుండా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సాహితీ పురస్కారాల ప్రదానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్ గైడ్స్ కార్యాలయంలో మధ్యాహ్నం 2గంటలకు సాహితీ పురస్కారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కాళోజీ పురస్కారాన్ని డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావుకు పాకాలా యశోధరెడ్డి పురస్కారాన్ని శ్రీమతి కె.వీణారెడ్డి లకు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓయూ తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య మసన చెన్నప్ప, ప్రముఖ ఆంగ్ల రచయిత డాక్టర్ వంగీపురం శ్రీనాథాచారి, డీఈఓ రవీందర్ తదితర ప్రముఖులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు.

సమాజ సేవకులకు వందనం

- మౌంట్ బాటిల్ స్కూల్లో గౌరవప్రద కార్యక్రమం

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



మౌంట్ బాసిల్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని " సమాజ సేవకులకు వందనం" పేరిట పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బందిని, ట్రాఫిక్ పోలీస్ వారిని ,ప్రభుత్వ వైద్యశాల వైద్యుల ను, అన్నదాతలను గౌరవ ప్రదంగా కలిశారు. మా యొక్క విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క సేవలకు గుర్తించి వారిని గౌరవంగా సన్మానించి వారికి మిఠాయిలు తినిపించారు.ఈ విధంగా విద్యార్థినీ విద్యార్థులు వారి యొక్క ప్రాధాన్యత సమాజం పైన ఎంత ఉందో వారి ద్వారా తెలుసు కున్నారు. ఈ విధంగా విద్యార్థినీ విద్యార్థులు సన్మానించడం వారికి ఎంతో గొప్పగా ఉందని అన్నదాతలు ట్రాఫిక్ పోలీసు వారు, వైద్యులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. విద్యార్థిని విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన కల్పించుటకొరకు పాఠశాల యాజమాన్యం ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయురాలు లత, ప్రిన్సిపల్ సోమశేఖర్, డైరెక్టర్ ప్రవీణ్ శిరీష, పాఠశాల చైర్మన్ చంద్రకళ వెంకటయ్య , పూజిత మోహన్ రెడ్డి,సాయిసుశాంత్‌కృష్ణ,విద్యార్థులు అభినందించారు.

నవతెలంగాణ
వనపర్తి
ఆదివారం | సెప్టెంబర్ 22, 2024 | www.navatelangana.com

పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా గౌని ప్రమోదిని



నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైరపర్సన్‌గా గౌని ప్రమోదిని నియమితులయ్యారు. మార్కెట్ నూతన కమిటీని ప్రకటిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా విజయవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లుగా ఈ.ఆంజనేయులు భూన్యాదిపురం, బత్తుల కవిత కంచిరావుపల్లి, ఈ.రామన్‌గౌడు తోమా లపల్లి, సయ్యద్ షహీద్ బేగం రాంపురం, పెద్దింటి రామకోటి రంగాపురం, బి.కృష్ణయ్య శ్రీరంగాపూర్, నరసింహనాయుడు సూగుర్, ఎం.శంకర్ శ్రీరంగాపూర్, వెంకటేష్ నాయక్ కంచిరావుపల్లితండా, మోతే రాములు, చంద్రకళ, ఇటుకూరి బుచ్చయ్య శెట్టి పెబ్బేరు నియమితులయ్యారు. వీరితోపాటు కమిటీ సభ్యులుగా సింగిల్ విండో చైర్మన్ శ్రీరంగాపూర్, జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్‌లను ప్రకటించారు. గౌని ప్రమోదిని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గౌని పాండేశ్వర్‌రెడ్డి సతీమణి. వ్యవసాయ మార్కెట్ కమిటీ నియా మకానికి కృషిచేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి, ముఖ్యమంత్రి, మంత్రులకు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మండల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు కామ్రేడ్ ఏచూరి సంస్మరణ సభ

నవతెలంగాణ -వీపనగండ్ల

వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్‌హాల్లో ఆదివారం సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు మండల కార్యదర్శి బాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం11 గంటలకు నిర్వహించనున్న సంస్మరణ సభకు కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చెరుపల్లి సీతారాములు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టీ.సాగర్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే మెఘా రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు హాజరు కానున్నరని పేర్కొన్నారు. అదే విధంగా మధ్యాహ్నం 2గంటలకు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. సంస్మరణ సభకు సీపీఎం మండల కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖు డైన కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర సాధనలో చేసిన కృషి ఎనలేనిదని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి స్మరించుకున్నారు. నిఖార్సయిన తెలంగాణ వాది బాపూజీ అన్నారు. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషిస్తూనే రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషి చేసిన గొప్ప రాజకీయవేత్త కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు.

విశ్వఖ్యాతి గడించిన 'సురవరం'

తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంగా తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలపడం శుభ పరిణామమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. 1952లో వనపర్తి నియోజక వర్గానికి తొలి ఎమ్మెల్యేగా ఎన్నికైన సాహిత్య పురస్కార గ్రహీత సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సహచర మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకుడైన సురవరం పేరుకు పూర్తిస్థాయిలో గౌరవం దక్కిందని పేర్కొన్నారు. మహిళా యూనివర్సిటీకి సైతం చాకలి ఐలమ్మ పేరును పెట్టడం గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని తెలిపారు.

సన్న వడ్లకు బోనస్, హైడ్రా బలోపేతంపై హర్షం

రానున్న ఖరీఫ్ సీజన్ నుంచే సన్న బియ్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ తెలంగాణ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. చెరువులు కుంటలు నాలాల పరిరక్షణకై ఏర్పాటు చేసిన హైడ్రాను పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తూ చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం సాహసోపేత నిర్ణయమని పేర్కొన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగర చుట్టూ ఏర్పాటు చేసే ఔటర్ రింగురోడ్డు వరకు రేడియల్ రోడ్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలపడం శుభసూచకమన్నారు. 24 గంటలు అత్యవసర సేవలు అందించే పోలీస్‌లకు ఆరోగ్య భద్రత స్కీం ఏర్పాటు చేయడం పోలీసుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోందన్నారు. అలతే మెడికల్ కళా శాలలకు 3,000 మంది సిబ్బంది నియామకాలకు క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమన్నారు. నల్గొండ జిల్లాలోని ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టు నిర్మాణం పనులు వేగవంతంగా చేయాలని, దీంతో 4లక్షల ఎకరాలకు సాగునీరు అందు తుందన్నారు. ఇందుకు కావలసిన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని క్యాబినెట్ ఆమోదం నిర్ణయం తీసుకుందన్నారు. శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డితో పాటు సహచర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధినీ చాటుతాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

న్యాయస్థానాన్ని త్వరగా ప్రారంభించండి



ఎమ్మెల్యేకు వినతి పత్రమిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-ఆత్మకూర్

దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన న్యాయస్థానాన్ని త్వరగా ప్రారంభించాలంటూ ఆత్మకూరు బార్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం అదజేసినట్లు తెలిపారు. శనివారం వారు ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి జూనియర్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయస్థానం మంజూరయ్యిందని, అందుకు గాను జిల్లా న్యాయశాఖ అధికారులు దేవరకద్రలోని వివిధ కార్యాలయాలను పరిశీలించారన్నారు. ఈ న్యాయస్థాన పరిధిలోకి దేవరకద్ర, సీసీ కుంట, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల మండలాలు వస్తాయన్నారు. కావున మీరు ప్రత్యేక చొరవ తీసుకొని దేవరకద్రలో న్యాయస్థానాన్ని ప్రారంభించేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బార్ అసోసియేషన్ సభ్యులు సి.రామేశ్వర్ రెడ్డి, బి.వి.రత్నం, వై.విజయభాస్కర్ రెడ్డి, వై.రవీందర్‌రెడ్డి, కే.వాస రెడ్డి, వినోద్, మన్యం తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ ఆకస్మిక మృతి

నవతెలంగాణ- వీపనగండ్ల



వీపనగండ్లకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ (44) శనివారం ఆక స్మికంగా మృతి చెందాడు. గ్రామస్తుల వివరాల ప్రకారం బాలకృష్ణకు బీపీ పెరగడంతో వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి వనపర్తి ఆస్పత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ మృతిపై గ్రామ నాయకులు సంతాపం ప్రకటించారు.

డీఆర్‌డీఓ పరామర్శ



బాలకృష్ణ మృత దేహానికి నివాళి అర్పిస్తున్న డీఆర్‌డీఓ ఉమాదేవి

ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ మృత దేహాన్ని శనివారం డీఆర్‌డీఓ ఉమాదేవి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల కోసం రూ.20వేలు అందజేశారు. బాలకృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానన్నారు. ఆమె వెంట ఈపీడీ సుల్తాన్,హెచ్‌ఆర్ మేనేజర్ వెంకటయ్య, ఏపీఓ శేఖర్ గౌడ్, ఆయా గ్రామాల టెక్నికల్ , ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండలం పరిధిలోని సింగంపేట గ్రామానికి చెందిన హరిజన్ సుంకన్న మృతి చెందగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శని వారం నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నర్సింలు గౌడ్, నాయకులు రఫీ, దేవన్న, మోహన్, రంగన్న, సత్యన్న, ఆనంద్, రాములు, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు .

పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ



విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, ఉపాధ్యాయులు

నవతెలంగాణ- పెబ్బేర్

పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి విద్యార్థినులకు సూచించారు. శనివారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పెబ్బేరు పురపాలక కేంద్రంలోని కస్తూర్బా బాలిక విద్యాలయంలో స్వచ్ఛతహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థినులతో స్వచ్ఛతహి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు వారంలో రెండు గంటలు స్వచ్ఛందంగా, శ్రమదానం చేసి పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. విద్యార్థులు తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్లాస్టిక్‌పై రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సిద్ధాంతాన్ని పాటించాలని, బాగా చదువుకొని ఉన్నత స్థానాలకి చేరుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కర్రె స్వామి, మున్సిపల్ కమిషనర్ కె.ఆదిశేషు, ప్రిన్సిపాల్ పద్మ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, వార్డు ఆఫీసర్ ఉమావతి, రుక్మిణీ, బాలీశ్వరమ్మ, సునీత,శిరీష, రాములమ్మ, రాజు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కష్టపడితేనే ఉజ్వల భవిష్యత్

వీపనగండ్ల: కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ప్రధానోపాధ్యాయుడు నరసింహ విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలోని జెడ్పీ హెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛతహి సేవా 2024 పురస్కరించుకొని విద్యార్థులకు పర్యావరణంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 9వ తరగతి విద్యార్థిని బిందుశ్రీ మొదటి బహుమతి, పదో తరగతి విద్యార్థిని దీపిక రెండో బహుమతి, 8వ తరగతి విద్యార్థిని అఖిల మూడవ బహుమతి, 9వ తరగతి విద్యార్థిని తులసి, పదో తరగతి విద్యార్థిని కల్పనలు నాలుగో బహుమతి సాధించారు. విజేతలకు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు నరసింహ, గ్రామస్తులు సూర్యవంశం వెంకటస్వామి, చుక్క కర్నాకర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గోవర్ధనగిరిలో విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శి

మాదిగలకు 14శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి



మేలుకొలుపు యాత్రలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

నవతెలంగాణ- మదనపురం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎస్సీ జనాభాలో 90 శాతం ఉన్న మాదిగలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 14 శాతం రిజర్వేషన్లను కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాదిగల మేలు కొలుపు యాత్ర శనివారం మాదిగ జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు జనంపల్లి కిరణ్ ఆధ్వర్యంలో కొత్తకోటకు చేరుకుంది. ఈ యాత్రకు ముఖ్య అతిథిగా పిడమర్తి రవి హాజరయ్యారు. ముందుగా పట్టణ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఉమ్మడి 10 జిల్లాలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం వారి జనాభా ఎంత ఉంటే అంత శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. మాదిగలు అధికంగా ఉన్నా మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల్లో మాదిగలకు 14 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఉద్యోగాలు భర్తీ చేసే అధికారం కలెక్టర్‌కి ఉంటుందని అందుకే జనాభా నిష్పత్తి ప్రకారం 14 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం హర్షనీయమని ఈ కమిటీ మాదిగ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 30 సంవత్సరాల క్రితం పెట్టిన ఈ ఏడు శాతం డిమాండ్ ఇప్పుడు అమలు చేస్తే మాదిగలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, పెరిగిన జనాభాకు అనుగుణంగా వర్గీకరణ చేయాలని జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని జిల్లా కేంద్రాల్లో మాదిగల మేలుకొలుపు యాత్ర చేపట్టినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని సామాజికవర్గ కులా లకు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం తక్కువగా ఉందని మాదిగలు, లంబాడీలు, మాలలకు, ముది రాజ్‌లకు మంత్రి పదవులు ఇవ్వాలని సూచించా రు. నా జాతి రిజర్వేషన్ అమలుపై ఇంకా మేల్కొ లేదని, దీనిపై పూర్తిగా అవగాహన కల్పించేందుకు జిల్లాల వారీగా యాత్ర చేపట్టామని గుర్తు చేశారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నాజాతి అన్నిటికి దూరం అవుతూనే ఉందని విద్య, రాజకీయం, ఆర్థిక, అన్నిరంగాల్లో పూర్తిగా వెనకబడి ఉందని ఇప్పటికైనా రిజర్వేషన్ అమలు పారదర్శకంగా జర గాలని సూచించారు. ఈనెల 30న ముగింపు సభ భువనగిరిలో ఉంటుందని మాదిగ సోదరులు అధి క సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్న లిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధనుష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపోగు ప్రశాంత్, ఉమ్మ డి జిల్లాల బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి ప్రశాంత్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయెజ్, మాజీ సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, సుభాష్, సుజ్ఞానం, అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు ఇజ్రాయిల్, సత్యన్న, కృపదానం, జెకే.రాజు, పద్మనెహ్రూ, మహేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎంలో భారీ చోరీ

- గ్యాస్ కట్టర్లతో బాక్స్ తొలగించి

రూ.17.92 లక్షల అపహరణ



ఏటీఎం సెంటర్‌లో తనికీ చేస్తున్న క్లూస్ టీం

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు బస్టాండ్ సమీపంలో ఉన్న ఎస్బీఐ ఏటీఎం భారీ చోరీ జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలో దుండగులు సుమారు రూ.17,92,500 నగదు అపహరించారు. ఏటీఎం నిర్వాహకులు, పోలీసులు వివరాల ప్రకారం పెబ్బేరు బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎస్బీఐ ఏటీఎం కేంద్రంలో గురువారం ఏటీఎం నిర్వాహకులు రూ.14 లక్షల నగదు లోడ్‌చేశారు. అప్పటికే అందులో రూ.9 లక్షల 19 వేలు ఉన్నాయి, మొత్తం రూ.23,19,700 ఉండగా కస్టమర్లు రూ.5,29, 200 డ్రా చేసుకున్నారన్నారు. శుక్రవారం తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని దొంగలు ఏటీఎంలోకి చొరబడి గ్యాస్ కట్టర్‌తో క్యాష్ బాక్స్ తొలగించి అందులో ఉన్న రూ.17,92,500ల నగదును దోచుకొని షెట్టర్ సగభాగం మూసి వెళ్లారు. శుక్రవారం ఉదయం కస్టమర్లు ఏటీఎం దగ్గరికి వచ్చి డబ్బులు లేకపోవడం వల్ల సగం వరకు మూసి ఉంచారనుకొని వెను దిరిగి వెళ్లి పోయారు. కాగా ఏటీఎం నిర్వాహకులు మెసేజ్ ఆధారంగా శుక్రవారం సాయంత్రం ఏటీఎం సెంటర్‌కు వచ్చి పరిశీలించగా నగదు చోరీ అయినట్లు గుర్తించి విషయాన్ని హైదరాబాద్ లోని ఏటీఎం సీనియర్ ఎగ్జిక్యూటివ్ నరసింహ గౌడ్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో శనివారం ఏఎస్పీ రామ్‌దాస్ తేజావత్, వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ, ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి క్లూస్ టీంతో వచ్చి తనిఖీ చేశారు. పెబ్బేరు ఏటీఎంలో ఇంత పెద్ద మొత్తంలో నగదు చోరీ కావడం ఇదే తొలిసారి. ఏటీఎం సీనియర్ ఎగ్జిక్యూటివ్ నరసింహగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ అపహరణ

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠ శాలలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఇంగ్లీష్ ల్యాబ్ గది తాళం పగలగొట్టి కంప్యూటర్ ఎత్తుకెళ్లి గదిలోని వస్తువులను ధ్వంసం చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈవిషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. వీటి విలువ దాదాపు రూ.30 వేలు ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్ తెలిపారు.

బైకును ఢీకొన్న డీసీఎం

- ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలం 44వ జాతీయ రహదారిపై శనివారం బైకును డీసీఎం ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఎస్సై హరిప్రసాద్ రెడ్డి వివరాల ప్రకారం మానపాడు మండలం బోరవెల్లికి చెందిన రాకేష్ (23), మధు మోటార్ సైకిల్‌పై పెబ్బేరుకు వస్తుండగా మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ వైపు టమోటా లోడుతో వెళ్తున్న డీసీఎం వెనక నుంచి ఢీ కొట్టి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న రమేష్ అక్కడికక్కడే మృతిచెందగా, మధు, డీసీఎం



రాకేష్ మృతదేహం



గాయపడ్డ మధు

డ్రైవర్ అనిల్, మరో వ్యక్తి నర్సింహకు గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించి, మృతదేహాన్ని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

సాయుధ పోరాట శౌర్య యాత్రను జయప్రదం చేయండి

- పీఎన్ఎం జిల్లా ఉపాధ్యక్షుడు కోటకొండ వెంకటేష్



కరపత్రాలు విడుదల చేస్తున్న ప్రజానాట్యమండలి నాయకులు

నవతెలంగాణ -మదనపురం

వీర తెలంగాణ సాయుధ పోరాట శౌర్య యాత్రను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి (పీఎన్ఎం) జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో శనివారం వీర తెలంగాణ సాయుధ పోరాట శౌర్యయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయుధ పోరాటవీరుల త్యాగాలను ప్రజానాట్యమండలి కళాకారుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. వనపర్తి పట్టణానికి ఈ నెల22న మధ్యాహ్నం 2 గంటలకు దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, రాష్ట్ర కళాకారుల చేత భూమికోసం, భుక్తి కోసం జరిగిన పోరాటాన్ని కండ్లకు కట్టినట్లు మన ముందు నాటిక ప్రదర్శించబోతున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, డప్పు కళాకారులు చెన్నయ్య, చిరంజీవి, సుధాకర్, రాజు, మొగిలి, కేవీపీఎస్ జిల్లా నాయకులు వెంకట్రాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

నవతెలంగాణ -ఆత్మకూర్

కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 23న చేపట్టనున్న చలో సంక్షేమ భవన్ కార్యక్రమ గోడపత్రికలను శనివారం అమరచింత మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈ. శ్యాంసుందర్, ఎస్.అజయ్, టిపిఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయంగా మారాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పదో తరగతి లోపు సంక్షేమ విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, ప్రతి నెల హాస్టల్లో వైద్య శిబిరం నిర్వహించాలని, అద్దె భవనల్లో కొనసాగుతున్న హాస్టల్లకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి హాస్టల్‌కు ప్రభుత్వం ట్యూటర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీ ఎస్ మండల నాయకులు విజయ్, అరుణ్, వినోద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో సమస్యలను పరిష్కరించాలి



వైద్యులతో మాట్లాడుతున్న ధర్మసమాజ్ పార్టీ నాయకులు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు వీరపాగా రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సందర్శించి, పరిసరాలను పరిశీలించి, రోగుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం వారు వైద్యులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రాజశేఖర్లతో సమస్యలపై చర్చించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ఆస్పత్రిలో తాగు నీటి సమస్య నెలకొన్నదని, రెగ్యూలర్ పర్మనెంట్ వైద్యులు లేకపోవడం వల్ల రోగులకు సరైన వైద్యం అందడం లేదన్నారు. ఆస్పత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ఆరు నెలల నుంచి వేతనాలు ఇవ్వల లేదన్నారు. పీఎస్‌సీ, సీఎస్సీ రెండు ఒకే భవనంలో ఉండడం వల్ల రోగులకు సరైన వైద్యం అందడం లేదన్నారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీరి వెంట ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు స్వామి, జిల్లా నాయకులు అశోక్, బలరాం, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎమ్మెల్యే వాకిటి పర్యటన

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణం, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు సీడీపీఓ లక్ష్మమ్మ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థినులు రక్తహీనతను మెరుగు పరుచుకునేందుకు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రాగులు, సజ్జలు, ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్రీలత, నర్మద, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు రఫిక భాను, ఖాజియా, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో అంబేద్కర్ నగర్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడి మండపం వద్ద శనివారం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జానకి రాములు, అజపాగ లక్ష్మణ్, సోంబాబు, బాల మన్యం, వెంకటన్న, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | సెప్టెంబర్ 22, 2024 | www.navatelangana.com



చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి ఏ. శ్రీదేవి

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్
చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి అన్నారు. పట్టణ సమీపంలోని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉంటే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. విద్యాహక్కు చట్టం, బాలల హక్కు చట్టం, ర్యాగింగ్ లాంటి చట్టాలపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని కోరారు. సుప్రీం కోర్ట్, హైకోర్టు ఆదేశాల మేరకు విద్యాసంస్థలలో నిర్వహిస్తామన్నారు. నేర ప్రవృత్తి గతంలో కంటే అధికమైన నేపథ్యంలో ముఖ్యంగా బాలికలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరమణ, న్యాయవాదులు రామ్గోపాల్, నాగరాజు, మల్లేష్, శ్రీను, జంగ య్య, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ ఆఫీసర్ తనిఖీ



నవతెలంగాణ-బిజినేపల్లి
మండలంలోని శనివారం నాగర్‌కర్నూల్ ఆర్డిఓ సురేష్ బిజినేపల్లి బూత్ లెవెల్ ఇంటింటి సర్వేను తనిఖీ చేస్తూ బూతు నెంబర్ 50 నుండి 55 వరకు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క సూపర్వైజర్ ఇంటింటికి వెళ్లి 18ఏళు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును వినియోగించే విధంగా చూడాలని తెలిపారు. అదేవిధంగా ఎమ్మార్వో ఆఫీస్‌లో వివిధ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ జనంపల్లి శ్రీరాములు, డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, గిర్దావరి బాలరాజు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ప్రిన్సిపాల్‌ని కలిసిన జిల్లా స్వేరోస్



నవతెలంగాణ-తెలకపల్లి
రంగారెడ్డి జిల్లా జగద్గిరిగుట్ట గురుకుల పాఠశాల నుండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకి బదిలీ ద్వారా వచ్చిన నూతన ప్రిన్సిపాల్ ఏ.లక్ష్మీని శనివారం స్వేరోస్ జిల్లా నాయకులు కలిసి పుష్పగుచ్ఛాన్ని అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్, జాయింట్ సెక్రెటరీ సంపత్ కుమార్, తాళ్లపల్లి భాస్కర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ ఫార్మ్ పరిశీలన



నవతెలంగాణ-తిమ్మాజిపేట
మండలంలోని గుమ్మకొండ గ్రామంలో శ్రీలక్ష్మి సంఘంలోని బాలమ్మ సభ్యురాలైన పౌల్ట్రీ ఫార్మ్‌ను డీపీఎం సుధాకర్, శ్రీనిధి ఆర్ఎం మహేందర్ కుమార్ శనివారం పరిశీలించారు. కోళ్ల పెంపకంపై నిధులు మంజూరు చేయ డంలో భాగంగా పరిశీలించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మదర్ యూనిట్‌లో భాగంగా నాటు కోళ్ల పెంపకం గురించి చర్చించారు. వారి వెంట ఏపీఎం శ్రీహరి, సీసీ తిరుపతమ్మ, వీఓఏ అరుణ ఉన్నారు.

గంజాయి, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి : సీఐ రవీందర్



నవతెలంగాణ-అచ్చంపేట
గంజాయి, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని అచ్చంపేట సీఐ రవీందర్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రగతి కళాశాలలో గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల నిర్మూలనపై డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత శక్తి పెడదారి పడుతుందన్నారు. బడి పిల్లల నుండి యూనివర్సిటీ స్టూడెంట్, రోజు కూలి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు, సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ఈ మత్తు బానిసలు అవుతున్నారని వారు గుర్తు చేశారు. నేటి సమాజంలో గంజాయి కొనడానికి డబ్బులు ఇవ్వలేదని కన్నవారిని కడతేర్చిన సంఘటనలు ఎన్నో సమాజంలో కనిపిస్తున్నాయన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి సమస్యకు శాశ్వత పరిష్కారాలు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు యువతకి ప్రజా చైతన్యం కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. విద్యాసంస్థల దగ్గర ఉండే చిన్న చిన్న దుకాణాదారులకు సైతం డ్రగ్స్, గంజాయి అమ్మితే కఠినచర్యలు ఉంటాయని వారికి హెచ్చరించాలని కోరారు. పట్టణాలలో గ్రామాలలో డ్రగ్స్, గంజాయి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వారు యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో అచ్చంపేట 2వ ఎస్సై ఇందిర, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు సుల్తాన్, రవి, శివ, రాజు, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి.. కేసు నమోదు

నవతెలంగాణ-తెలకపల్లి
పిడుగుపాటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘ టన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి. నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధి లోని రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోడ రాములు (47) శనివారం తన వ్యవసాయ పొలంలో కొట్టంలో పశువులను కట్టేస్తుండగా సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి పిడుగుపాటుకు గురై మృతి చెందినట్లు తెలిపారు. వెంటనే నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు. మృతుని భార్య సంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు వారు తెలిపారు. బోడ రాములు మృతితో గ్రామాల్లో విషాదఛాయలు అలముకున్నాయి.

దసరా పండుగ నాటికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అప్పగిస్తాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ -కల్వకుర్తి
ఈ ఏడాది దసరా పండుగ నాటికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అప్పగిస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పోరాట సమితి నాయకులు శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. లక్కీ డిప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇప్పటివరకు లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే దృష్టికి ఇచ్చారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో మరమ్మత్తులు వెంటనే చేపట్టి లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో మరమ్మత్తులు చేపట్టడానికి ఇప్పటికే అధికారులను ఆదేశించామని గుర్తు చేశారు. చిన్న చిన్న సమస్యల వల్ల లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించలేకపోయామని దసరా తర్వాత ఇండ్లు లబ్ధిదా రులకు అప్పగిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు, లబ్ధిదా రుల సంఘం కార్యదర్శి కృష్ణవేణి, ఉపాధ్యక్షుడు నరసింహ, వెంకటాచారి, సాయిబాబా, శ్రీనివాసులు, బాలకృష్ణ, మంజుల, భాగ్యమ్మ తదితరులు ఉన్నారు.

పాడి రైతుల వినూత్న నిరసన

- రోడ్డుపై పడుకుని ఆందోళనకు దిగిన పాడి రైతులు



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్
పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను చెల్లించాలని కోరుతూ పాడి రైతుల సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో రైతులు శనివారం వినూత్న నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకులు కిషోర్ ఆధ్వర్యంలో రైతులు పాల శీతలీకరణ కేంద్రం నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహబూబ్‌నగర్ చౌరస్తాలో రైతులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కిషోర్ నడిరోడ్డుపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా పాడి రైతులకు రావాల్సిన బిల్లులు పెండింగ్‌లో పెట్టడం వల్ల పాడి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా ఆందోళనలు చేపడుతున్నప్పటికీ అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ స్పందించడం లేదని మండిపడ్డారు. వెంటనే అధికారులు స్పందించి రైతులకు రావాల్సిన పాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలని కోరారు. కార్యక్రమంలో పాటి రైతులు బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం, కాజా పాషా, మల్లేష్, మహేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరి ఎన్నాళ్లంటూ నాటక ప్రదర్శన



నవతెలంగాణ-వంగూరు
వంగూరు మండలం డిండి, చింతపల్లి గ్రామంలో శనివారం ప్రజా నాట్యమండలి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శౌర్య యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా వీర తెలంగాణ నాటక ప్రదర్శన కళాకారులచే, తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పీఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు కట్ట నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందు కళారూపాల ద్వార వెట్టి చాకిరి, దోపిడీ, విసునూరి రామచంద్రారెడ్డి దౌర్జన్యం, ఆగడాలను కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శన ద్వారా అందరికీ తెలిపారు. వెనుకటి కాలంలో ఎలా ఉన్నాయి. పండించిన పంటను కూడా భూస్వాములకు అప్పగించాలి. ఎవరైనా చేసిన పనికి తగిన కూలి అడిగితే వారిని చిత్రహింసలు పెట్టారని దున్నేవారికి భూమి కావాలని అడిగితే కాశీమ్ రజ్వీకి చెప్పించి సైన్యాన్ని పెట్టిన చంపించేది.ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో సంఘం నాయకుల సహకారంతో వెట్టి చాకిరి వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, చైతన్య పరచి పోరాటరూపం దాల్చిదొరలను, పెత్తందారీ విధానాన్ని బద్దలు కొట్టి కమ్యూనిస్టుల నాయకత్వాన పది లక్షల ఎకరాలను పేదలకు పంచింది. వెట్టిచాకిరి విముక్తి చేషింది. తెలంగాన సాయుధ రైతాంగ పోరాట చరిత్రను డిండి, చింతపల్లి గ్రామ ప్రజలకు ప్రజానాట్య మండలి కళాకారులు క్లారూపాల ద్వారా ప్రదర్శనల ద్వారా అందరికీ చూపించారు. ఈ కార్యక్రమంలో కళాకారుల బృందం జిల్లా కన్వీనర్ బొల్లి జగన్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.బాలస్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతా అంజనేయులు, మండల సీఐటీయూ కార్యదర్శి ఉప్పునుంతల మండల కార్యదర్శి నాగరాజు, లక్ష్మయ్య, బాబు, బి.శివరాములూ, గ్రామ ప్రజలు గంటల గోపాల్, టిల్లు శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, సత్యం, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఛలో సంక్షేమ భవన్ గోడ పత్రిక విడుదల



నవతెలంగాణ-కందనూలు
జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కేవీపీఎస్ ఆధ్వర్యంలో శనివారం 23న ఛలో హైదరాబాద్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23న హైదరాబాదులోని సంక్షేమ భవన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 2017లో పెంచిన మెస్ చార్జీల ధరల తో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నేడు మార్కెట్‌లో ఉన్న నిత్యావసరాల ధరలు అధికంగా ఉండడం వల్ల విద్యార్థులకు మెనూ ప్రకారం మెనూ అందడం లేదన్నారు. కేవలం ప్రభుత్వం మెనూ చార్ట్ చూపి విద్యార్థుల కడుపులను మాడుస్తుందన్నారు. రాష్ట్రంలో సుమారు 3లక్షల 30వేల మంది విద్యార్థులు సంక్షేమ హాస్టల్లో చదువుతున్నారని, హాస్టళ్లకు మౌలిక వసతులు శాశ్వత భవనాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో ప్రభుత్వం హాస్టల్లో మరమ్మత్తుల కోసం కొంతమేర నిధులను విడుదల చేస్తామని చెప్పి ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. రాష్ట్రంలో 858 సంక్షేమ హాస్టల్లు అద్దె భవనాలు కొనసాగుతున్నయని వీటికి శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమల సత్యనారాయణ, బక్క కృష్ణ, శివరాం, నరేందర్, రాములు, కృష్ణా, చంద్రయ్య పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈనెల 23న హైదరాబాద్‌లోని 'చలో సంక్షేమ భవన్' కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక విడుదల చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి బత్తిని రాజు, మండల నాయకులు సాయి, రాంబాబు, పరమేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి







నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్
కొండా లక్ష్మణ్ బాపజీ వర్ధంతిని పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘం, బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సబ్ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఊరుకొండ : మండల కేంద్రంలోని స్టేజి వద్ద మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎండి. అక్బర్, దార గోపాల్, ఎండి.ఖాదర్, ఎండి.నసీర్, అంజనేయులు, ఎండి.మహబూబ్, ఎండి.జాంగిర్, ఎండి.మహిముద్ పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాలలో భారత స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మొదటిసారి రాజీనామా చేసిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణా రెడ్డి, మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్, పాఠశాల ఉపాధ్యా యులు శ్రీధర్, రత్నశేఖర్, రాజప్ప, మహమ్మద్, అశోక్ కుమార్, కొములయ్య శ్రీకాంత్ రెడ్డి, ఊర్మిళ, ఇందుమతి, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





నవతెలంగాణ-అచ్చంపేట
ఈ సృష్టిలోని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా చెట్లను పెంచాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని రంగాపూర్‌లో ఫ్రెండ్స్ ఎన్విరాన్మెంటల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఎలుకచింత, మల్ల నేరేడు, రాగి, నేరడు, తదితర వెయ్యి మొక్కలు నాటారు. మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షణ చాలా ముఖ్యమన్నారు. భూమి మీద మనుషుల తో పాటు పకృతి వన్యప్రాణులు, పక్షులు గురించి ఆలోచన చేయడం గొప్ప ఆలోచన అన్నారు. పకృతిని కాపాడడానికి కృషి చేస్తున్న నేచర్ ఫ్రెండ్స్ ఎన్విరాన్మెంటల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమం లో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, రోటరీ క్లబ్ చైర్మన్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడు బాలకోటి రెడ్డి, ఎన్జీవో సభ్యులు జెట్టి రమేష్, కొరకుల శ్రీనివాస్, తగిలి బాల కురుమయ్య వెంకటేష్, పాతలావత్ రమేష్, బిచ్చ పాల్గొన్నారు.

ఊరుకొండ : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గల వాటర్ ట్యాంకులను శుభ్రపరచి.. నీటిని క్లోరినేషన్ చేయించారు. మండల కేంద్రంలోని నర్సరీని సందర్శించి.. మొక్కల సంరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో గల అన్ని మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

బల్మూరు : మండల పరిధిలోని కొండానాగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాల ఆవరణలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పరంగి రవి ఆధ్వర్యంలో కళాశాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో విద్యార్థులు పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.వెంకటయ్య, అధ్యాపకులు డాక్టర్ దూప్సింగ్, బి.జాన్‌బాబు, డాక్టర్ లక్ష్మ గౌడ్, డాక్టర్ బాలరాజు, వెంకటస్వామి, గాయత్రి, అధ్యాపకేతర సిబ్బంది నరసింహులు, శివమ్మ, లలిత, చంద్‌బీ, రేణుక వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశంలోనే తొలి ఆర్థో డాంటిస్ట్ ఎమ్మెల్యేగా.. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



నవతెలంగాణ - తిమ్మాజిపేట
దేశంలోనే తొలి ఆర్థో డాంటిస్ట్ ఎమ్మెల్యేగా కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా శనివారం ఆయనకు బెంగళూరులో ఘనంగా సన్మానించారు. బెంగుళూరులో జరిగిన 58వ ఇండియన్ ఆర్థో డాంటిస్ట్ కాన్ఫరెన్స్‌కు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. దేశంలోనే తొలి ఆర్థో డాంటిస్ట్ ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒక ఆర్థో డాంటిస్ట్ ఎమ్మేల్యే కావడం, ప్రజా జీవితంలో ఉండి ప్రజలకు సేవ చేయడం గర్వంగా ఉందని వారిని ప్రశంసించారు. ఎమ్మేల్యే మాట్లాడుతూ నన్ను ఇంత గొప్ప స్థానంలో ఉంచినందుకు నియోజక వర్గ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు.

ప్రతి చిన్నారికి వాక్సినేషన్ తప్పనిసరి

- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్



నవతెలంగాణ-బిజినేపల్లి
మండలంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రవి కుమార్, కుమార్ నాయక్, మండలంలోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లింగసానిపల్లి, కారుకొండ అవుట్ రీచ్ ఏరియాలలో నిర్వహిస్తున్న వాక్సినేషన్ కార్యక్రమాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు తమ పరిధిలోనీ వ్యాక్సిన్ డ్యూ లిస్ట్‌లో ఉన్న ప్రతిఒక్క చిన్నారిని వాక్సిన్ సెంటర్‌కు తీసుకొచ్చి వాక్సిన్ వేయించాలని సూచించారు. వాక్సిన్ వేయించిన చిన్నారులందరి వివరాలను ఎప్పటికప్పుడు యూ విన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణా అధికారి రాజేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలున్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత : ఎంపీడీఓ



నవతెలంగాణ-వెల్దండ
నాటిన ప్రతి మొక్కను రక్షించుకునే విధంగా ఏర్పాటు చేయాలని మండల పరిషత్ అధికారి సత్యపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కొట్ర గ్రామ పరిధిలో శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అవేన్యూ ప్లాంటేషన్‌ను ఎంపీడీవో పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో ఈశ్వర్ జీ, టెక్నికల్ అసిస్టెంట్ లింగం, సత్యనారాయణ పాల్గొన్నారు.

హిందీ దివస్ టీఎల్ఎం మేళా



నవతెలంగాణ-వెల్దండ
మండల పరిధిలోని కొట్ర ఉన్నత పాఠశాలలో శనివారం హిందీ దివాస్ పురస్కరించుకొని టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు టీఎల్ఎంలో వారు తయారు చేసిన వస్తువులు, పరికరాలతో హిందీ భాషలో పాల్గొన్న విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు. టీఎల్ఎం మేళా మండల కేంద్రంలోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాల, పోతేపల్లి, రాచూరు, కల్వకుర్తి మండలం మాచర్ల ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి హాజరయ్యారు. అనంతరం హిందీ దివాస్ సందర్భంగా పాఠశాలలో టీఎల్ఎం నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయుడు జాంగిర్‌ను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రేమకుమారి, వెల్దండ హెచ్ఎం రవీందర్ నాయక్, వనజా, తౌర్య ఉపాధ్యాయులు చెన్నకేశవులు, మన్సూర్, నరసింహ, మక్బుల్ చారి, రామారావు, విజయ్, సరితా, ప్రభావతి, సీఆర్పీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

'బాల్య వివాహాలను నిరోధించడమే సామాజిక బాధ్యత'



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి
బాల్య వివాహాలను నిరోధించడం సామాజిక భాధ్యత అని సాతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం ఎం.శ్రీశైలం అన్నారు. శనివారం మండల పరిధిలోని సాతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిల్డ్రన్స్ ఫౌండేషన్ సౌజన్యంతో, కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం ఉపాధ్యాయులు, ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు చేత ప్రతిజ్ఞ చేయించారు. 18 ఏళ్లు నిండని అమ్మాయికి, 21 ఏళ్లు నిండని అబ్బాయికి వివాహం చేయకూడదని, అది చట్ట ప్రకారం నేరంగా గుర్తించి రెండేళ్లు జైలుశిక్ష, లక్షరూపాయల జరిమానాతో పాటు దీనిలో భాగమైన అమ్మాయి, అబ్బాయి, తల్లిదండ్రులు, బంధువులు, పెళ్లి నిర్వాహకులు, మద్దతుదారులు శిక్షణ పడతాయన్నారు. బాల్య వివాహాలను చేయడం వల్ల వారి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత లేక వారి భవిష్యత్తు జీవితంలో ఎన్ని రకాల నష్టాలు ఎదురవుతాయన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్టు తెలిస్తే సంబంధిత అధికారులకు అనగా చైల్డ్ లైన్ 1098కి, పోలీస్ శాఖ-100కు, కోనేరు సంస్థ వారికి, గ్రామ కార్యదర్శికి, తహసిల్దారుకు, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారికి, సీడీపీఓ, బీబీఏ హెల్ప్ లైన్ నెంబరు 18001027222 వారికి, అంగన్వాడీ వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజాప్రతినిధులకు తక్షణమే సమాచారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరి, లక్ష్మయ్య, వెంకట్, శంకరరెడ్డి, పాపన్నాయుడు, కృష్ణయ్య, సుజాత, లక్ష్మి, జయ ప్రసాద్, వాణీ, శ్రీదేవి, రామచంద్రయ్య, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్యలో లెవెన్ కేవీ లైన్ తొలగించాలి



నవతెలంగాణ-తాడూరు
ఇంళ్ల మధ్యలో 11కేవీ లైన్ తొలగించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. మండలంలోని అంతారం గ్రామంలో శనివారం దేశముని బాలరాజ్ ఇంటి నుండి డోజర్ రాజు ఇంటి వరకు ఇండ్ల పైన 11కేవీ వైర్లు పోవడం వలన వర్షాలు వస్తే ఇండ్లకు కరెంట్ షాక్ వస్తుందని 11 కేవీ వైర్లు ఊరవతల కెళ్ళి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలుకు ఇళ్లు లేక ఉన్న స్థలంలో ఇళ్ల నిర్మాణం చేసుకుంటే అందులో 11 కేవీ వైర్లు ఉండడం వలన భాష ముని బాలరాజ్ ఇండ్ల నిర్మాణం మధ్యలోనే ఆపేశారు. కరెంట్ షాక్ రావడం వలన నిర్మాణం ఆగిపోయిందన్నారు. అధికారులు స్పందించి 11 కేవీ కరెంటు లైన్ తక్షణమే తొలగించి ఊరు బయటకి ఏర్పాటు చేయాలని కోరారు. కరెంటుతో ప్రజలకు ఇబ్బంది ఉంటే కరెంటు అధికారులు స్పందించి ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు మాత్రం ఈ సమస్య ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కరెంట్ అధికారులు స్పందించి కరెంటు లైన్ మార్చాలని లేనిపక్షంలో గ్రామస్తులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజు, వెంకటయ్య, ఎండి.సుల్తాన్, బాలస్వామి, రమేష్, వెంకటయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మంచిగా చదివి ప్రయోజకులు కావాలి

• ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవ తెలంగాణ - ఊట్కూర్

పాఠశాల విద్యార్థులు మంచిగా చదివి ప్రయోజకులు కావాలని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలోని ప్రాథమికో ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదిలో వెళ్లి విద్యార్థిని కృప రాణి గణితంలోని ఏడవ ఎక్కం చదవాలని సూచించగా విద్యార్థిని ఏడవ ఎక్కం చదవడం జరిగింది. అలాగే ఇక్కడ డిక్టేషన్ మాదిరిగా అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిగా ఎక్కాలు ఎవరికి వస్తాయో వారు జీవితంలో ఎక్కాల్లో ముందు ఉంటారన్నారు. ఇంకా ఎంత మందికి ఎక్కాలు వస్తాయి తదితర వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకు న్నారు తరగతి గదిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు ఎంతమంది హాజర య్యారు తదితర విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనం తరం పాఠశాలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని పరిష్కరిస్తామన్నారు.ఆయా కార్యక్రమాల్లో స్థానిక మాజీ ప్రజా ప్రతిని ధులు గ్రామ పెద్దలు ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

మామిడి,జామ తోటల పరిశీలన

నవతెలంగాణ - మల్దకల్



మండల పరిధిలోని విఠలాపురం గ్రామంలో హార్టికల్చర్ డీఆర్డిఓ ఏసీఎల్ బి నర్సింగ్ రావు శనివారం జామ ,మామిడి తోటలను పరిశీలించారు. మామిడి తోటల యజమానులకు జామ తోటల యజమాను లకు వారికి పంటలపై అవగాహన కల్పించారు. ఏ సమయంలో ఏఏ ఎరువులను వాడాలో వారికి క్షుణ్ణంగా తెలియజేశారు. జామ తోటలు మామిడి తోటలు అతి ముఖ్యంగా వాటర్ ప్రాబ్లమ్ ఉండేవారన్నారు. దీనిని ఎక్కువ మంది పెట్టడం జరుగు తుందన్నారు. ఆ నీటి శాతం తక్కువగా అవసరం పడే జామ తోటలు మామిడి తోటలను ఉత్సాహపరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆర్టికల్చర్ నుండి ఆ పంట లకు కావలసినటువంటి పనిముట్లు ఎరువులు తదితర అంశాలపై డిఆర్డిఓ ఏసీఎల్ బి నర్సింగరావు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, ఏపీ డి ఓ శ్రీనివాసులు, ఈసీ నాగరాజు ,ఏటిఎం నరహరి, టి ఏ ప్రమీల పిఎస్ రామకృష్ణ ,ఎఫ్ఎ దేవన్న ,తదితర రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవ తెలంగాణ - ఊట్కూర్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి మైనుద్దీన్ అహ్మద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. విద్యార్థుల వారి తల్లిదండ్రులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాల, వాతావరణ మార్పుల వల్ల విద్యార్థులు సీజనల్ వ్యాధులైన జ్వరం, వాంతులు, విరేచనాలు, టైఫాయిడ్, మలేరియా, వ్యాధులు వ్యాపించే అవకాశం లేకపోలేదని సూచించారుఅనంతరం పరిశుభ్రత పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమ ంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

మల్లెపల్లి గ్రామంలో : మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలోని యు పి ఎస్ పాఠశాలలో పేరెంట్స్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే పేరెంట్స్ టీచర్స్ సమావేశం విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో గానో దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న అంశాలు ఇంటిదగ్గర అభ్యాసం చేసినప్పుడే వారికి పాఠశాలలో నేర్పిన అంశాలు బాగా అవగాహన అవుతాయన్నారు. అనంతరం ఒకటో తరగతి విద్యార్థులు జాలి ఫోనిక్స్ ఆధారంగా ఇంగ్లీష్ పదాలు చక్కగా చదివి ప్రదర్శన పేరెంట్స్ ముందు చేయటం పట్ల విద్యార్థులకు విద్యార్థుల కుటుంబ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం వసుంధర అహ్మద్ విద్యార్థుల కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

కరాటే పోటీలో ఎం. అమూల్య బంగారు పతకం

నవ తెలంగాణ - నారాయణపేట



జిల్లా కేంద్రం లోని పళ్ల వీధికి చెందిన విద్యార్థినీ యం. అమూల్య స్థానిక కృష్ణవేణి హై స్కూల్ లో 4వ తరగతి చదువు తుంది. మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీలో శిక్షణ పొందుతు ఈ నెల 17న జడ్చర్లలో నిర్వహిం చిన జాతీయ స్థాయి విఐపి చాలెంజర్స్ చాంపియన్‌సిప్ కరాటే పోటీలో బంగారు పథకం సాధించినందుకు కృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. శాలువాతో సన్మానించి బంగారు పథకంతో పాటు సర్టిఫికెట్ అందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని అభినందించారు. కార్యక్రమంలో మాస్టర్ కేశవ్ అకాడమీ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం పై అవగాహన

నవతెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో పోషణ మాసం సంద ర్భంగా శనివారం అన్న ప్రసన్న ప్రోగ్రాం నిర్వహించారు సీమం తులు (ఇమ్యునైజేషన్) సమావేశం నిర్వహించారు గర్భిణీలకు బాలింతలకు తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసిడి ఎస్ సూపర్వైజర్ గీత అంగన్వాడీ టీచర్ ఇంద్ర వైద్యశాఖ సిబ్బంది అంగన్వాడి సెంటర్ ఆయా ఆశ వర్కర్ గర్భిణీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు

గర్భిణీ స్త్రీలు పోషిక ఆహారం తినాలి



గట్టు :గట్టు మండలంలోని ఆలూరు గ్రామంలో అంగనవాడి కేంద్రం నందు పోషణ మాసంలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక మం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వాసంతి మాట్లా డుతూ బాలింతలు గర్భిణీ స్త్రీలు పోషకాహారం తినాలని ఆమెన్ అర అదేవి ధంగా బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లిళ్ల చేయాలని అన్నారు అలా చేస్తేనే వాళ్ళ ఆరోగ్యం మంచి ఉంటుందని ఆమె తెలియజేశారు ఆమెతోపాటు అంగన్వాడీ టీచర్లు జ్యోతి చంద్రకళ ఇంద్ర కళావతి ఆశా కార్యకర్తలు అంగనవాడి చిన్నారి బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు

క్రీడాలు మనసిక ఉల్లాసానికి ఇస్తాయి

నవతెలంగాణ - ఊట్కూర్

క్రీడాలు మనసిక ఉల్లాసానికి ఇస్తాయని స్థానిక మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు శనివారం 68వ పాఠశాల క్రీడా సమాఖ్య ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఎంపికలు క్రీడా పోటీలు నిర్వహించారు. అండర్14 అండ్ 17 బాల బాలికలు(వాలీబాల్. కబడ్డీ .కోకో) నిర్వహించారు. ఈ క్రీడ పోటీలు పోటీల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు. క్రీడా పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ చింతా ఎంపీడీవో ధనంజయ గౌడ్, రవి, ఎస్సై కృష్ణంరాజు ,పిఎసిఎస్ చైర్మన్ బాల్ రెడ్డి వైద్యశాఖ ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ ,స్థానిక మాజీ ఎంపీటీసీ హనుమంతు,జమీర్ అలీఎల్కోటి జనార్ధన్‌రెడ్డి పాఠశాలల ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానకు వసతులు కల్పిస్తాం

• మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి



నవ తెలంగాణ - ఊట్కూర్

పల్లె దవాఖానకు కావలసిన వసతులు ప్రభుత్వం ద్వారా కల్పిస్తామని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మండల పరిధిలోని కొల్లూర్ గ్రామంలోని పల్లె దవాఖానకు ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పల్లె దవాఖానాలు ఎలాంటి వసతులు ఉన్నాయన్నారు. ఉండాల్సిన మౌలిక వసతులు అన్నీ ఉన్నాయా లేవా అని ఆరా తీశారు. గ్రామంలో జరిగే డెలివరీలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె దవాఖానకు కావలసిన ప్రహరీ గోడను ఏర్పాటు చేయించి నీటి వసతి విద్యుత్ వసతి కల్పించడం జరుగుతుందన్నారు .పల్లె దవాఖానలో కావలసిన కుర్చీలు దగ్గర వాటిని ప్రభుత్వం ద్వారా మంజూరు మంజూరు కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. పల్లె దవాఖానకు చికిత్స కోసం రోగులకు ఎలాంటి ఇబ్బందులు ఉండరాదని సూచించారు.

ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాన్ని పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధి కారులకు ఆదేశించారు.శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఆయిల్ ఫామ్ సాగు పై ఉద్యానవాన,వ్యవసాయ, గ్రామీణా భివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ తోటల పెంపక విస్తీర్ణం పెంచడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలో 10,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయడానికి నిర్ణయించగా, ప్రస్తుతం 6,500 ఎకరాలలో సాగు చేయుటకు గుర్తించడం జరిగిందని, మరో 4,000 ఎకరాలలో సాగు చేసేందుకు ఆ రైతులను ప్రోత్సహిం చాలని, తద్వారా గద్వాల జిల్లాలో ఆయిల్ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందని అన్నారు. దీని ద్వారా స్థానిక రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. ఆయిల్ పామ్ సాగుకు రైతులను గుర్తించి వారికి అవగాహన కల్పించి, తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని అన్నారు. పంట సాగు ప్రక్రియ, సబ్సిడీలతో సహా అన్ని వివరాలను రైతులకు వివరించాలని అధికారులకు ఆదేశించారు.ఆయిల్ ఫామ్ సాగు ప్రారంభ దశలో ఉన్నప్పుడు అంతర పంటల ద్వారా కూడా ఆదాయం పొందవచ్చని, రైతులు ఇతర పంటలను కూడా సాగు చేయవచ్చని, ఈ విషయంపై మండల స్థాయి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులను ప్రోత్సహించడానికి, ఇప్పటికే విజయవంతంగా ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులను రోల్ మోడల్‌గా చూపించాలన్నారు. తద్వారా ఇతర రైతులు కూడా సాగుకు ముందుకొచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు రైతులకు ఆయిల్ పామ్ సాగు ద్వారా పొందే ఆదాయం, లాభ, నష్టాల గురించి స్పష్టంగా వివరించాలని అన్నారు.బ్యాంకర్లు రైతులకు అవసరమైన రుణాలు, సబ్సిడీలు అందజేయాలని సూచించారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ కూడా భాగస్వామిగా పనిచేసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు సహకారం అందించాలని సూచించారు.

ఆయిల్ పామ్ సాగులో ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు ఏడాదికి రూ. 2,100/- (మొత్తం రూ. 8,400/-) పంట యాజమాన్యానికి మరియు అంతర పంటల కోసం,అలాగేరూ. 11,001/- మొక్కల కొను గోలుకు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన రైతులకు రూ. 41,325/- అందిస్తోందన్నారు. డ్రిప్ పరికరాలపై ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం రాయితీ, బీసీ. వెనుకబడిన తరగతులకు 90శాతం రాయితీ, ఓ.సి. రైతులకు 80% రాయితీ అందించబడుతుందాని మరియు ఎస్సీ, ఎస్టీ రైతులు 10శాతం వాటా, బి.సి. రైతులు 10శాతం,ఓ.సి. రైతులు 20శాతం వాటా చెల్లించి, 12శాతం . కూడా చెల్లించాల్సి ఉంటుందాని తెలిపారు, తద్వారా తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. పంట సాగులో అన్ని విధాలుగా రైతులకు సహకారం అందించాలని ఈ ప్రణాళికకు సంబంధించి వారానికి ఒక సారి నివేదిక ఇవ్వాలని, రైతులకు నిరంతర ఆదాయ వనరులు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగా రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, ఎల్.డి.యం అయ్యప్ప రెడ్డి, ఉద్యానవన, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి మండల స్థాయి అధికారులు, టి.ఎస్ ఆయిల్ ఫెడ్ అధికారులు, ఎ.పీ.ఓలు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని, రాజీమార్గ మే రాజమార్గమని ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28వ తేదీన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు.ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వ ర్యంలో ఈ నెల 28 -9 -2024 తారీఖు వరకు నారాయ ణపేట,కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భ ంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు.రాజీ పడదగిన కేసుల్లో ఉన్న వారు చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవ ద్దని ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడు కలిసిమెలిసి ఉండా లని కాబట్టి రాజీమార్గం రాజా మార్గ మని ఎస్పీ తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసు లు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు,చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవ చ్చని ఎస్పీ అన్నారు.కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారు డు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్ ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధి తులకు మంచి అవకాశం అని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

ర్యాగింగ్ కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు : షి టీమ్

నవ తెలంగాణ - నారాయణపేట



ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, ప్రతిరోజు గేమ్స్ ఆడాలని, తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాల రాజు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి. కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ 8712670398 నంబర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగు తుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యా నాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు గేమ్స్ ఆడాలని ఏదో ఒక గేమ్ పై మక్కువ చూపాలని గేమ్స్ ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, పాల్గొన్నారు.

విద్యార్థులు ముంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

• జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక

నవతెలంగాణ - గట్టు



గట్టు మండల పరిధిలోని ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యా యులు నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదం డ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో భాగంగా జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైనటువంటి అంశాలు తెలియజేశారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రతిరోజు విద్యార్థులను పొలం పనులకు పంపించకుండా పాఠశాలకు పంపిస్తే వారి భవిష్యత్తు బాగుంటుందని విద్యార్థి యొక్క తల్లిదండ్రులకు తెలియజేశారు ఇప్పుడు వాళ్ళని పాఠశాల బంద్ చేపించి పంట పొలాలకు పంపిస్తే రాబోయే రోజుల్లో మీ యొక్క పిల్లలకు భవిష్యత్తు సం చేసిన వాళ్ళు అవుతారని ఆమె తెలియజేశారు కనక విద్యార్థులను ప్రతిరోజు తప్పకుండా పాఠశాల పంపించిన బాధ్యత విద్యార్థి ఒక తల్లిదండ్రులదే పైనే ఉంటుందని ఆమె అన్నారు అనంతరం.కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యా యులు విద్యార్థుల తల్లిదండ్రులకు బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వల్ల జరుగుతున్న నష్టాలు ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు మొదలుగా అంశాలపై పలు షార్ట్ ఫిలిమ్స్ డిజిటల్ ద్వారా చూయించి వాటిని పూర్తిగా క్షుణ్ణంగా వివరించారు. సమావేశపు అనంతరం జిల్లా . విద్యార్థులకు రెండవ జత ఏకరూప దుస్తులను కూడా వారి చేతుల మీదగా అందజేశారు అనంతరం పత్తి పొలాలు సందర్శించి పొలంలో పనిచేస్తున్న విద్యార్థులను బడికి రావాల్సిం దిగా బాల కార్మికులకు తెలియజేశారు. కార్యక్రమం లో ఎంపీడీవో చెన్నయ్య ఎంఈఓ నర్సింలు ఏపీ.సి చైర్మన్ లక్ష్మీ గ్రామపంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, మహిళా సమాఖ్య సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు నారాయణ, రాజేష్ కుమార్, శ్రీకాంత్, సుజాత, లక్ష్మి, శ్రీలేఖలు పాలు పంచుకున్నారు.

ఘనంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - గట్టు

గట్టు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నందు మాచర్ల యం డి ఆలి సమక్షంలో ఎమ్మెల్యే కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఆయన కేక్ కట్ చేసి పూల మాల శాలువాతో ఘనంగా సత్కరించి కేకును తిని పించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయ కులు బి డాక్టర్ సురేష్ ఆనంద్ బుడకల హుసేన్ నర్సింహులు శాలి కాజన్న గౌడు పాల్గొన్నారు

మల్దకల్: మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి అమరవాయి నాగర్ దొడ్డి మల్దకల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి క్యాంప్ కార్యా యంలో జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యేకు అమర వాయి గ్రామ మాజీ ఎంపీటీసీ పెద్ద గోపాల్ రెడ్డి తమ్ కృష్ణారెడ్డి కరుణాకర్ రెడ్డి మహేష్ ఎమ్మెల్యే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మల్దకల్ నుండి మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్ మధు



మల్దకల్‌లో ...

నారాయణ, తిమ్మరాజు, మురళి, బట్టి మల్దకల్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.నాగర్ దొడ్డి నుండి మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సవరణ ఎంపిటిసి తదితరులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని కస్తూరి బాయి ధరూర్ బీసీ హాస్టల్ లో ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా ధరూర్ మండల బికెఎంఆర్ సైన్యం, నాయకులు ఆధ్వర్యం లో గ్రీజర్, ఇన్వర్టర్స్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా వితరణ చేశారు.. అదే విధంగా ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నుంచి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కి కేకు ను తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ :గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి మండల కాంగ్రెస్ నాయకులు వెంకటాపురం గోపి 101 కొబ్బరికా యలు సమర్పించారు.అంతకుముందు ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ నల్ల హనుమంతు, మాజీ జెడ్పీటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మండల అధ్యక్షుడు ఆర్. ఊరుకుంద, మండల గౌడ అధ్యక్షుడు యుగేందర్ గౌడు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు టీచర్ గోవింద్, ఆంజనేయులు, వెంకటపురం గోపి, శేఖర్‌రెడ్డి, తిక్కన్న, గోపాల్ యాదవ్, చిన్న శేఖర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, పైటాల నర్సింలు, గోవిందు రెడ్డి, హరిప్రసాద్ గౌడ్, డి.వీరన్న,ఆర్. వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



గట్టులో ...



ధరూర్‌లో ...

సీఎం కార్యదర్శిని కలిసిన పేట ఎమ్మెల్యే



నవతెలంగాణ - నారాయణపేట

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యదర్శి మాణిక్ రాజును శనివారం హైదరాబాదు లోని సచివాలయంలో నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా యణపేట నియోజకవర్గం లోని పలు ప్రధాన సమస్యలను కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. కార్యదర్శి మణిక్ రాజు మాట్లాడుతూ పరిష్కారనికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్ పంపిణీ

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని చిన్న పోర్ల గ్రామంలో చిన్న పొర్ల గ్రామ ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు యూసుఫ్ మెమోరియల్ ట్రస్ట్ మోడ్రన్ పాఠశాల నారాయణపేట వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు మహమ్మద్ హుస్సేన్ కే. జాకీర్ జావిద్ ఇర్షాద్ నిసార్ మక్బూల్ పాషా షాంకూర్ ముబిన్ తదితరులు పాల్గొన్నారు

ప్రభలుతున్న విషజ్వరాలు

నవతెలంగాణ - ధరూర్

గద్వాల్ జిల్లాలో వాతావరణ మార్పుల వల్ల విషజ్వరాలు విస్తృతంగా పెరుగుతున్నాయి. సరైన డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు లేకపోవడం, ముళ్లపొదలు, ఆగి ఉన్న మురుగు నీరు ఉండడంతో దోమల బెడదా పెరిగి డెంగ్యూ మలేరియా వంటి విషజ్వరాలతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధరూర్ పరిశుభ్రత పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

ఎల్ఈడి ట్యూబ్ లైట్ తయారీ పై విద్యార్థులకు వర్క్ షాప్



నారాయణపేట :కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అటవీ వాతావరణ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ (జాతీయ హరిత దళం) నారాయణపేట జిల్లా ఆధ్వర్య ంలో తేదీ 21-09-2024 నాడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల యజమాన్య పాఠశాలలకు చెందిన 8, 9వ తరగతి విద్యార్థులకు ఎల్ఈడి ట్యూబ్ లైట్ తయారీ, వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ పై ఒక్కరోజు వర్క్ షాప్ ను జిల్లా పరిధిలోని జడ్.పి. హెచ్.ఎస్ జాజాపూర్ పాఠశాలలో నిర్వ హించినట్లు ఎన్జిసి జిల్లా సమన్వయ కర్త హెచ్. భానుప్రకాష్ తెలిపారు.కార్యక్ర మానికీ ముఖ్య అతిథి గా, ఎన్జిస రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి రాజశేఖర్, ఇంచార్జి అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రాంచంద్రాచారి, సెక్టోరియాల్ అధికారులు నాగార్జునరెడ్డి, శ్రీనివాస్, కమ్యూనిటీ మొబైలింగ్ ఆఫీసర్ రాజేంద్రకుమార్, జెడ్ పి హెచ్ స్ జాజాపూర్ గజిటెడ్ హెడ్ మాస్టర్ భారతి హాజరు అయ్యారు. ఎన్జిసి జిల్లా సమన్వయ కర్త హెచ్. భానుప్రకాష్ మాట్లాడుతూ ఎన్జిసి ఎకో క్లబ్ నుండి మొత్తము 50 పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేసుకోగా ఈరోజు వర్క్‌షాప్‌లో 36 పాఠశాల నుండి140 మంది విద్యార్థులు మరియు 36 మంది గైడ్ టీచర్లు హాజరైనారు. రాష్ట్ర ఎన్జిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజశేఖర్ గారు ఎల్ఈడి పై రాష్ట్ర ఎన్జిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజశేఖర్ ఎల్ ఈ డ బల్బు యొక్క ప్రాధాన్యతను, ఎల్ఈడి బల్బు లను తయారు చేసే విధానాన్ని విద్యార్థులకు తెలియజేసారు. వర్క్ షాప్ కు వచ్చిన విద్యార్థులంతా వారే స్వయంగా ఎల్ఈడి బల్బులను తయారు చేసారు. అనంతరం విద్యా ర్థులకు వారు స్వయంగా తయారు చేసిన ఎల్ఈడి బల్బులను వారికి అందజేసారు. వర్క్ షాప్ లో పాల్గొన్న ప్రతి విద్యా ర్థులకు గైడ్ టీచర్లకు సర్టిఫికెట్లను అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఉమ్మడి మహబూబ్‌నగర్
ఆదివారం | సెప్టెంబర్ 22, 2024 | www.navatelangana.com



దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి : ఎస్సై

- ఆత్మహత్యల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-తెలకపల్లి

ప్రతి వ్యక్తి దృఢ సంకల్పబలంతో ముందుకు సాగాలని, ఎప్పుడు పాజిటివ్ ఆలోచనలు చేయాలని స్థానిక ఎస్సై బి.నరేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీఎల్ఆర్ విద్యాసంస్థలు డిగ్రీ, ఇంటర్ విద్యార్థులకు ఆత్మహత్యల నివారణపై అవగాహన సమావేశం విద్య సంస్థ కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశభక్తిని అలవర్చుకోవాలని నిరుత్సాహపడకుండా అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఎదగాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు ఒత్తిడికి గురి కాకుండా సానుకూల దృక్పథంతో ముందుకెళ్లాలని సూచించారు. విద్యాసంస్థ గురువులు పెద్దలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఎదగాలని చెడు అలవాట్లు, సావాసాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో విద్యా సంస్థ డైరెక్టర్లు మురళీధర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.ప్రకాష్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగాత్మక విద్యతోనే ఉన్నత స్థాయికి..

- సోహం అకాడమీ ఫౌండర్ సహదేవ్..



నవతెలంగాణ-వెల్దండ

నేటి సమాజంలో ప్రతి విద్యార్థి ప్రయోగాత్మక విద్యతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరగలుగుతారని సోహం అకాడమీ ఫౌండర్ సహదేవ్ అన్నారు. శనివారం వెల్దండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, మాడల్ పాఠశాలలో ఎన్‌సీసీ, సీఎస్ఆర్ కంపెనీల మద్దతుతో సోహం అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోబోటిక్స్ ఇన్ అకాడమిక్‌పై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో సృజనాత్మక సాంకేతిక నైపుణ్యాభివృద్ధిని పెంపొందించాలని లక్ష్యంతో రోబోటిక్స్‌పై శిక్షణ అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏదైనా సమస్య వస్తే రోబడికి ద్వారా ఏవిధంగా సమస్యను ఏవిధగా పరిష్కరించాలనే సామాజిక స్పృహ విద్యార్థులు రావడం లక్ష్యంగా ప్రతి విద్యార్థి రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలను తెలపడం జరుగుతుందన్నారు. రోబోటిక్స్ పై అవగాహన కలిగి ఉండడం వల్ల రాష్ట్రంలో జరిగే రోబోటిక్స్ ప్రదర్శన పోటీలలో, ఇన్నోవేషన్ పోటీలలో వెల్దండ విద్యార్థులు సైతం పాల్గొన విధంగా వారికి రోబోటిక్స్ అందిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులందరికీ శిక్షణ సర్టిఫికెట్స్ తోపాటు రోబోటిక్స్ కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెల్దండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, మోడల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కేజీబీవీల అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తి



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని నియమించేందుకు శనివారం నాగర్‌కర్నూల్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని డీఈఓ కార్యాలయంలో 1:3 పిలిచిన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం పూర్తయిందని బాలిక విద్యా పర్యవేక్షణ అధికారిని శోభారాణి తెలిపారు. కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న 41 బోధన సిబ్బందిలో ఏడు పోస్టుల రిజర్వేషన్లకు సంబంధించిన అభ్యర్థులు అందుబాటులో లేకపోవడంతో ఏడు పోస్టులను క్యారీ ఫార్వర్డ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కేజీబీవీ లో సబ్జెక్టుల వారీగా ఖాళీగా ఉన్న 34 పోస్టులకు సంబంధించి 1:3 ప్రకారం 92 మంది అభ్యర్థులను పిలువగా నేడు 65 మంది అభ్యర్థులు, అలాగే నాగర్‌కర్నూల్ పట్టణంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న రెండు పోస్టుల భర్తీకి 5 మంది అభ్యర్థులను పిలువగా నలుగురు అభ్యర్థులు శనివారం నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలనకు హాజరైనట్లు ఆమె తెలిపారు. ఈ ధ్రువపత్రాల పరిశీలనలో సమగ్ర శిక్ష గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి, నోడల్ అధికారి కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, నూరుద్దీన్, మురళీధర్ రెడ్డి, యజిఎఫ్ సెక్రటరీ పాండు, సెక్షన్ క్లర్క్ వెంకట్రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న ఆంజనేయులు

- రెడ్ క్రాస్ పిలుపుకు స్పందించి రక్తదాత



నవతెలంగాణ-కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న కొల్లాపూర్ కు చెందిన రాధ కు అత్యవసరంగా ఏ పాజిటివ్ ప్లేట్ లెట్స్ అవసరం కావడంతో నిన్న మొదటి సారి ప్లెట్లేట్ అందించడం జరిగిందని ఈరోజు మరొక యూనిట్ ప్లెట్లెట్స్ ఎక్కించాలని వైద్యుల సూచన మేరకు వారి కుటుంబ సభ్యులు జిల్లా యూత్ సమన్వయకర్త కుమార్ ను సంప్రదించడంతో , కుమార్ పిలుపు మేరకు దేశిటిక్యాల గ్రామానికి చెందిన ఆంజనేయులు మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి ప్లేట్లెట్స్ ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సెక్రటరీ రమేష్ రెడ్డి, మాట్లాడుతూ.. నేడు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన ప్లేట్ లెట్స్ ను అందజేసన ఆంజనేయులు, నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారని, ప్రస్తుత సమాజంలో కుటుంబ సభ్యులే రక్తదానానికి ముందుకు రావడం లేదని, అలాంటిది ఏ సంబంధం లేకపోయినా తోటి వారి ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో ప్లెట్లేట్స్ దానం చేయడం అభినందనీయం అని అన్నారు. యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ కుమార్ మాట్లాడుతూ.. ఏ పాజిటివ్ ప్లెట్లెట్స్ అత్యవసరం అని ఒక్క పిలుపుకు స్పందించిన ఆంజనేయులు అభినందనీయుడు అని ప్రతి ఒక్కరూ ఆపదలో ఆదుకోవాలి అనే సామాజిక స్పృహ ఉండాలని అత్యవసర సమయంలో స్పందించి, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న అంజనేయులు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ కుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులు కృష్ణా రావు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల

- డీఐఈఓ వెంకటరమణ



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కార్పొరేట్ కళాశాలలకు దీటుగా కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలను తీర్చిదిద్దడం అభినందనీయమని డీఐఈఓ వెంకటరమణ అభినందించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి ప్రత్యక్షతన శనివారం జరిగిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని చదువులో ముందుకు సాగాలని ఆయన కోరారు. విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించి జూనియర్ కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన సూచించారు. జిల్లాలోనే ఇక్కడ జూనియర్ కళాశాలలో అత్యధిక విద్యార్థులతో కళాశాల కొనసాగడం అభినందనీయమని అన్ని ప్రాంతాలలో ఈ విధంగా కళాశాలలు అభివృద్ధి చెందితే ఎంతో ఉపయోగ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెణయ్య, రమాకాంత్, సదానందం గౌడ్, శ్రీనివాస్, భీమేష్, రాజేష్, మల్లికార్జున్, బాలరాజు, లక్ష్మీ పాల్గొన్నారు.

44వ జాతీయ రహదారిపై పుల్లూరు చెక్ పోస్టు వద్ద

వాహనాల తనిఖీ

- అనుమానాస్పద వ్యక్తులకు ఫింగర్ ప్రింట్ తనిఖీలు
- తనిఖీల్లో ఏలాంటి పత్రాలు లేని 5 బొలిరో వాహనాలు, 124 ఆటోలు, 102 ద్విచక్ర వాహనాలు సీజ్
- 16 డీడీ కేసులు, 35 ఓవర్ స్పీడ్ కేసులు నమోదు



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

44వ జాతీయ రహదారిపై పుల్లూరు చెక్‌పోస్టు వద్ద శనివారం డీఎస్పీ కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా సివిల్, సాయుధ బలగాలు, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో జాతీయ రహదారిపై మెగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ముగ్గురు సీఐలు, 18 మంది ఎస్సైలు, 180 మంది పోలీస్ సిబ్బందితో చేపట్టినా మెగా వాహన తనిఖీల్లో కర్నూల్ వైపు నుండి ఇటు హైదరాబాద్ వైపు నుండి ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను, వాహనాల డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. పరిమితికి మించి ప్యాసింజర్లను తీసుకెళ్తున్న వాహనాలను సీజ్ చేసి జరిమానాలు విధించారు. గూడ్స్ వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అందుకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. బస్సులను సైతం ఆపి ప్యాసింజర్ బ్యాగ్‌లను తనిఖీ చేసి పంపించారు. ఈ సందర్భంగా వాహనదారులతో ఎస్పీ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా మూడు రాష్ట్రాలకు సరి హద్దుగా ఉన్నందున జాతీయ రహదారిపై ఎలాంటి ఇల్లీగల్ మెటీరియల్ ట్రాన్స్‌పోర్ట్ కాకుండ ఉండేందుకు మరియు గూడ్స్ వాహనాలలో ప్యాసింజర్స్‌ను తరలించకుండ ఉండేందుకు, ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్స్‌ను తరలించకుండా ఉండేందుకు వాహనదారులకు, ప్యాసింజర్స్‌ను అవగహన కల్పించేందుకు మెగా వాహన తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు.ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్స్‌ను తరలించవద్దని, గూడ్స్ వాహనాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్యాసింజర్స్‌ను తరలించకూడదని, ఈ మధ్యనే పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్స్ వెళ్లడం వల్ల ప్రమాదం జరిగిన విషయన్ని గమనించాలన్నారు.

అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్‌ను పరిశీలన..

ఈ తనిఖీల్లో 76 బస్సులు, 256 గూడ్స్ వాహనాలు, 168 లారీలు, 171 కార్లు, 134 ఆటోలు, 365 బైక్ లను తనిఖీలు చేశారు. తనిఖీల్లో ఏలాంటి ధ్రువ పత్రాలు లేని 5 బులోరో వాహనాలు, 124 ఆటోలు, 102 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి, 16 డీడీ కేసులు, 35 ఓవర్ స్పీడ్ కేసులు, 12 స్పాట్ చలాన్స్ నమోదు చేశారు.

ఉల్లంఘించిన వారికి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనదారులు సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ఇంటి నుండి బయటకు వచ్చిన ప్యాసింజర్స్‌కు సురక్షితంగా గమ్య స్థానానికి చేర్చగలమనే నమ్మకం వాహన దారులు కల్పించాలన్నారు. ఈ మెగా తనిఖీల్లో వాహనదారులకు ఏలాంటి ఆటంకం కలుగకుండా తనిఖీలు చెప్పట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో ఆలంపూర్, గద్వాల్, శాంతి నగర్ సీఐలు రవి బాబు, నాగేశ్వర రెడ్డి, టాటా బాబు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌టక్టర్ రాజు, 18 మంది ఎస్సైలు, 180మంది పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

న్యూ లైఫ్ ఆస్పత్రి నిర్వహకులకు షో కాజ్ నోటీసు

- ఆస్పత్రి రిజిస్ట్రేషన్ ఎందుకు రద్దు చేయకూడదో సమాధానమివ్వాలి

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని న్యూ లైఫ్ ఆస్పత్రి నిర్వాహకులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శుక్రవారం షో కాజ్ నోటీసును జారీ చేశారు. న్యూ లైఫ్ ఆస్పత్రిపై వచ్చిన ఫిర్యాదులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు, మీడియాలో వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ నోటీసులను జారీ చేశారు. ఈ నెల 19న తాడూరు మండలం ఎత్మతాపూర్ గ్రామానికి చెందిన ఎస్. స్వప్న అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు, మార్చి 18న బి.పృథ్వీరాజ్ బీఎస్పీ నాగర్‌కర్నూల్ అధ్యక్షుడు ద్వారా అందిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ షో కాజ్ నోటీసు జారీ చేసినట్లు అందులో పేర్కొన్నారు. న్యూ లైఫ్ ఆస్పత్రిలో ఎండీ.సమీర్ అర్హత లేకున్నా రోగులకు వైద్యం చేస్తున్నాడని,అదేవిధంగా ఆస్పత్రికి వచ్చిన మహిళా పేషెంట్ల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని, బిజినపల్లి మండలం గుడ్లనర్వ గ్రామానికి చెందిన వట్టేపు అరవింద్ అనే యువకుడి విషయంపై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా న్యూ లైఫ్ ఆస్పత్రి లైసెన్స్‌ను ఎందుకు రద్దు చేయకూడదో మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆ నోటీసులో పేర్కొన్నారు.

పై ఆరోపణలకు సమాధానం ఇవ్వని ఎడల ఆస్పత్రి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడం జరుగుతుందని అందులో పేర్కొన్నారు. ఇట్టి నోటీసు ను ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్‌కు, న్యూ లైఫ్ ఆస్పత్రి కన్సల్టెంట్ డాక్టర్ కే.సుధాకర్‌కు జారీ చేశారు.

తెలంగాణ ఉద్యమానికి ఆదిగురువు కొండా లక్ష్మణ్ బాపూజీ

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- తెలంగాణ బోలతనాన్నికి నిలువుటద్దం కొండా లక్ష్మణ్ బాపూజీ
- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ ఉద్యమానికి అది గురువు కొండ లక్ష్మణ్ బాపూజీ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యభూమిక పోషించారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనసే లక్ష్యంగా ఉద్యమించి తెలంగాణ బాపూజీగా నిలిచారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉప సభాపతిగా, మంత్రిగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రిపదవి త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్ రాష్ట్ర బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు అమోఘం

స్వాతంత్ర సమరయోధులు, కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలు అమోఘమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.శ్రీనివాస్ గౌడ్ వేరువేరుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖుడని తెలిపారు. స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడు. 1952లో ఆసిఫాబాదు నుంచి ఎన్నికై హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించాడన్నారు. ఆ తర్వాత కూడా శాసనసభ్యుడిగా నుంచి ఎన్నికై 1971 వరకు కొనసాగాడన్నారు. నిఖార్సయిన తెలంగాణ వాది అని, తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త అన్నారు. 1969, 2009-12 తెలం గాణ ఉద్యమాలలో పాల్గొన్నాడన్నారు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషిచేశాడని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ 1915, సెప్టెంబర్ 27న కొమరంభీం జిల్లా, వాంకిడిలో జన్మించారన్నారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో ఆబిడ్స్ పోస్టాఫీసుపై, కోఠీలో ఉన్న బ్రిటిష్ రెసిడెన్సీపై జాతీయ జెండా ఎగురవేసి సంచలనం సృష్టించారన్నారు. హైదరాబాద్ విముక్తి పోరాటంలో విప్లవ పంథాను అనుసరించిన బాపూజీ, స్వాతంత్ర్యానంతరం పార్లమెంటరీ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉప సభాపతిగా, మంత్రిగా, శాసనసభ్యునిగా సేవలందించారన్నారు. ప్రత్యేక తెలంగాణ తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించారన్నారు. 96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో తెలంగాణ కోసం దీక్ష చేశారన్నారు. బాపూజీ 97 సంవత్సరాల వయస్సులో 2012, సెప్టెంబరు 21న హైదరాబాదులో మరణించాడన్నారు. ఆయన అంత్యక్రియలు సెప్టెంబరు 22న జలదృశ్యంలో జరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంటర్ రైల్వే సలహా సంఘం మాజీ సభ్యులు అచ్యుత రామారావు, క్యాంప్ ఆఫీస్ పర్యవేక్షకులు అడ్వకేట్ బుచ్చన్న, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాముకెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రకాష్, నందిపేట తిరుపతయ్య, షఫీ, టిఎమ్ఆర్ యువ సైన్యం మనిగిళ్ల శివ యాదవ్ పాల్గొన్నారు.



విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రులపైనే ఉంది

- ప్రధానోపాధ్యాయులు నందకిషోర్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రతి విద్యార్థి భవిష్యత్తు వారి తల్లిదండ్రుల పైనే ఆధారపడి ఉందని వెన్నచర్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందకిషోర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వెన్న చర్ల, చంద్రకల్, దేవుని తిరుమలాపూర్ గ్రామాలలోని పాఠశాలలో ప్రతినెలా జరిగే తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుని తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ వి.సత్యం వెన్న చర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందకిషోరు లు మాట్లాడుతూ పిల్లలు ఎక్కువ సమయం గడుపు తారని వారి ప్రవర్తన కూడా తల్లిదండ్రులకే ఎక్కువగా తెలుస్తుందని అందుకోసం తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని చదువు పట్ల, ప్రవర్తన పట్ల ఎప్పటికప్పుడు గ్రహిస్తూ ఉండాలని సూచించారు. పిల్లలు ప్రతి రోజు పరిశుభ్రత పాటించే విధంగా కృషి చేయాలి,ఉతికిన బట్టలు ధరించేవిధంగా తల్లిదండ్రులు వారికి అలవాటు చేయాలి,పరిశుభ్రత పాటించకపోతే సీజన్ వ్యాధులకు గురికావలసి వస్తుంది. కావున గురికాకుండా మనం కాపాడుకోవడం వారి బాధ్యత అని, విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు వస్తున్నారా లేదా అని కూడ తెలుసుకోవాలని, ఎక్కడైనా పొరపాటు ఉంటే తమ దృష్టికి తేవాలనివాటిని సరిదిదు కోసం కృషి చేస్తామని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం తల్లిదండ్రులు నుండి సలహాలు చూచనలు తీసుకున్నారు. అలాగె ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకన్న చక్కటి విద్యను బోధిస్తున్నామని అందుకోసం ప్రతి పిల్లవాని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వెన్నచర్ల గ్రామ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ డి.బాల కిష్టమ్మ, గ్రామ సోషల్ వర్కర్ తిరుపతయ్య గౌడ్, దేవుని తిరుమలాపూర్ గ్రామంలోని మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు, వార్డు సభ్యులు బోలె విష్ణు, బాలస్వామి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దుండగులపై కఠిన చర్యలు తీసుకోండి

- రూరల్ ఎస్సైకి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్



నవతెలంగాణ-వనపర్తి

ఐ.టి టవర్ కు శంకుస్థాపన దిమ్మె ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని రూరల్ ఎస్. ఐ కి టిఆర్ఎస్జిల్లా పట్టణ నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, మాజీ సర్పంచ్ సుధాకర్, సింగిల్ విండో డైరెక్టర్ చెన్నారెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, స్టార్.రహీమ్, సూర్యవంశపు.గిరి, జోహెబ్ హుస్సేన్, హేమంత్ ముదిరాజ్, చిట్యాల.రాము, ఏ కె.పాషా, ఆరీఫ్, వెంకటేష్ గౌడ్, పి.మహేష్, సత్యం, బాలకృష్ణ, మన్నెం, శ్రీను, సురేష్, భాస్కర్,శేఖర్,మోహన్ నాయి, తదితరులు పాల్గొన్నారు.

బాలబాలికల హ్యాండ్ బాల్ సెలక్షన్ ట్రయిల్స్ జిల్లా టీం ఎన్నిక

నవతెలంగాణ-నారాయణపేట

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి అండర్ 17 హ్యాండ్ బాల్ సెలక్షన్ ట్రయిల్స్ మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు ఎన్నిక ఈ నెల 24న నారాయణపేట జిల్లా కోస్గి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించబడునని నారాయణపేట జిల్లా క్రీడా సమాఖ్య అధ్యక్షులు నర్సిములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పోటీలో పాల్గొనదల్చిన బాలబాలికలు తమతో పాటు ప్రస్తుత చదువుతున్న బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, ఇంటర్ విద్యార్థులైతే పదవ తరగతి మెమో జిరాక్స్ ను తమ వెంట తీసుకొని రావాలి. మిగతా వివరాల కోసం బాలరాజు పీడీ 9120799991 నంబర్‌ను సంప్రదిం చాలని కోరారు.

జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చెయ్యాలి

- మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి
- మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలి

నవ తెలంగాణ-కందనూలు

జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ మాదిగల మేలుకొలుపు యాత్ర ఈనెల 19న హైదరాబాదులో ప్రారంభమై శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ జాతి హక్కుల కోసం మూడు దశాబ్దాలుగా మాదిగలు కొనసాగిస్తున్న ఉద్యమం, ఉమ్మడి రిజర్వేషన్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాదిగ జాతి హక్కుల ఉద్యమం రాష్ట్రం రెండుగా విడిపోయి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడి మాదిగల ఉమ్మడి రిజర్వేషన్ల కొట్లాటలో ప్రభుత్వంతో ఇంకా ఇలాగే అలాగే కొనసాగుతుందన్నారు. ప్రస్తుత జనాభా దృష్టిలో పెట్టుకొని జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణను చేపట్టి అందులో మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రజా, అంబేద్కర్ సంఘాలు, దళిత, ఎమ్మార్పీఎస్ మాదిగ జేఏసీ, తెలంగాణ దండోరా, మాదిగ శక్తి, బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30 వరకు మాదిగల మేలుకొలుపు యాత్ర కొనసాగుతున్నదన్నారు.

కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ బోరెల్లి సురేష్, రాష్ట్ర కార్యదర్శి కే.రామ కృష్ణ, జిల్లా అధ్యక్షులు సాయిబాబు, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి అభి, నాయకులు కొత్తపల్లి వినోద్, పరశురాములు, దళితదండు రాష్ట్ర అధ్యక్షులు బచ్చలకూర బాలరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమళ్ళ మొగులయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎత్తపు చంద్రస్వామి, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు బచ్చలకూర శివ, దేవరపాగా రవి తదితరులు పాల్గొన్నారు.

